Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL. 30. ANDHRA PATRIKA. MADRAS. THURSDAY, 17-2-1944 No 268

రష్యా పోలండు వివాదం

పరిష్కారం దుస్సాధ్యమని తోచుచున్నది

లండను, ఫిబ్రవరి 15 : రష్యా పోలాండు వివాదాన్ని తృప్తికరంగ పరిష్కరించు విషయమై చర్చిలుగారు గావించుచున్న ప్రయత్నాలు అనుకూలఫలితము లొసగు సూచన లేమాత్రం కనుపడుట లేదని ఒక ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు.

రష్యాప్రభుత్వమువారు తాము ఇటీవల సూచించిన పరతులలో మార్పుగావించెదరనిగాని ఈ పరతులను పోలాండు ప్రభుత్వమువారు అంగీకరించెదరనిగాని తలచుటకు వీలులేకున్నది. స్టాలినుకు ఈ విషయమై చర్చిలు లేఖ వ్రాసియుండుటనే కొంత ఆశ కలుగుచున్నది. పోలాండులోని రహస్య పక్షములవారి అభిప్రాయములను తెలిసికొనిన పిమ్మట చర్చిలుగారు స్టాలినుకు మరొక లేఖ పంపవచ్చును. కాని ఈలోపుగ కర్జనులైనను రష్యాసేనలు దాటిన చో రష్యా పోలాండు ప్రభుత్వములమధ్య రాయబారములు జరుపుటకే అవకాశ ముండదని తోచుచున్నది.

రష్యావైఖరిలో మార్పు

పోలాండులో రష్యాసేనల విజయంవల్ల ఏర్పడిన స్థితిని పోలాండుప్రభుత్వం గ్రహించుటలేదు. రష్యాప్రభుత్వం వైఖరి పూర్తిగ మారిపోవుననియు మాస్కోలో ఏర్పడియున్న పోలాండు దేశభక్తుల సంఘమును పోలాండు తాత్కాలిక ప్రభుత్వముగ అంగీకరించి వారితో అన్ని రాయబారాలు జరుపవచ్చునని తోచుచున్నది.

పోలాండులోని రహస్యసంఘాలు జర్మనులతోనే యుద్ధము చేయవలయుననియు, పోలాండు పరతులను అంగీకరించినమీదటనే రష్యాకు తోడ్పడవలయుననియు ఇటీవల పోలాండు ప్రభుత్వమువారొక ప్రకటన గావించియుండిరి. ఈ ప్రకటన మాస్కోకు అధికమగు ఆగ్రహం కలుగజేసెను. ఈఉత్తరువును పోలాండు ప్రభుత్వం ఉపసంహరించుకొని కర్జనులైనను అంగీకరించినచో రాజీ కుదురుటకు అవకాశముండునని కొందరుతలచుచున్నారు. (ఇ.ఎక్స్‌ప్రెస్)

ఇండియామంత్రికి బదులు మాజీ ఇండియామంత్రి

లండన్, ఫిబ్రవరి 16:—

ఎమెరికి ఇంకా పడిసెంగానే వున్నందున బొగ్గు గనులలో స్త్రీలపని విషయమై సారెస్సెన్ వేయబోయే ప్రశ్నకు ఇండియా మంత్రి పక్షాన రిచర్డు బట్లర్ సమాధానం చెబుతాడు. బట్లర్ ప్రస్తుతం విద్యా విచారణసంఘాధ్యక్షుడు, మాజీ ఇండియామంత్రి.

గోదుమల గరిష్ఠధర నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:—

గోధుమల గరిష్ఠ ధర నిర్ణయము విషయమై ఇండియా ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారనియు, మార్చి నెల మొదటివారంలో జరుగనున్న ధరల నిర్ణయ సలహాసంఘ సమావేశంలో ఈ విషయమై నిర్ణయం జరుగుననియు తెలియుచున్నది రు. 8/8/ నుండి రు.10/- లోపుగ గరిష్ఠ ధర నిర్ణయింపబడునని ఊహింపబడుచున్నది.

జపాను సేనకు విమానాలు కావాలి

టోకియో రేడియో ప్రకటన

లండను, ఫిబ్రవరి 15:—

నేడు టోకియో రేడియో ఇట్లు ప్రకటించెను:—

న్యూ బ్రిటను దీవిలోని రాబాలువద్ద నున్న జపానుసేనకు మనము ఎక్కువగా విమానాలు సప్లయి చేయగల్గితే, అనట తన విమానబలమును రెండింతలు మూడింతలు చేసితే, మన శత్రువును అచట సులభంగా జయించగలం. రాబాలులోని జపాను సైనికులే కాదు, అన్ని యుద్ధరంగాలలోను ఉన్న జపానుసేనలకు ఎక్కువ విమానాలు, ఎక్కువ ఆహారవస్తువులు, ఎక్కువ మందుగుండు ఆయుధసామగ్రి కావలెననుచున్నారు. కాబట్టి జపానుదేశంలో ఉన్న జపాను ప్రజలే సైనికావసరములను సప్లయి చేయాలి.

జపాను విమానబలం తగ్గినది

వాషింగటను, ఫిబ్రవరి 15:—

వార్డల్‌దీవులలో అమెరికను విమానాలు యథేచ్ఛగా వ్యవహరిస్తున్నవనియు, శత్రు విమానాల ప్రతిఘటన అంతగా లేదనియు అమెరికా యుద్ధకార్యదర్శి కలనలు నాక్సుగారు యీ వారాల పత్రికా ప్రతినిధుల సభలో చెప్పిరి. జపానుకు సప్లయిలు మందుగుండు విమానాల లోటుగా నున్నదని దీనివల్ల విదితమగుచున్నదనిరి. (రాయిటర్)

4 జపానువావలు ముంచబడెను

చంకింను, ఫిబ్రవరి 15:—

చైనా కోస్తాలోని పూచోలేవుకు దూరంగా ఉన్న ఒక జపానువావల ముఠాలో చేరిన 4 జపానువావలు మిత్రవిమానాలచే ముంచబడెను. ముంచబడిన వావలలో రెండు పరకుల వావలు కలవు. మరొకటి రహదారివావ. యివిగాక మూడు వావలు చెడగొట్టబడెను. ఈ విమానదాడి పట్టపగలు జరిగింది.

హాలండు తీరంలో శత్రునౌకలకు నష్టం

లండను, ఫిబ్రవరి 15:—

రాత్రి హాలండు తీరంలో ఒక జర్మను శతఘ్ని వాహక నౌకపై మరికొన్ని చిన్న శత్రు నౌకలపై బ్రిటిషు యుద్ధనౌకలు, దెబ్బ తీసినవి. శత్రునౌకలు చాల నష్టపడినవి.

నూటికి 25 చొప్పున రైల్వేఛార్జీలుహెచ్చింపు

మూడవతరగతి ప్రయాణికుల సౌకర్యాలకు 10 కోట్లు

రాబోవు సంవత్సరం రైల్వేవాగనుల కొరత తగ్గును

భారతఅసెంబ్లీలో ప్రభుత్వసభ్యుని రైల్వేబడ్జెటు అంచనాల వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: నేటిదినం భారతఅసెంబ్లీసభలో ట్రాన్సుపోర్టు సభ్యుడు సర్ ఎడ్వర్డు బెంథాలుగారు రైల్వేబడ్జెటును ప్రవేశపెట్టిరి.

"ఏప్రెలు 1వ తేదీనుండి రైల్వే ప్రయాణీకుల ఛార్జీలు నూటికి 25 వంతున హెచ్చించబడును. ఇందువలన 10 కోట్ల రూపాయిలు ఆదాయం హెచ్చును." ఈసొమ్మును తగ్గు తరగతి ప్రయాణీకుల సౌకర్యార్థం రైలుబండ్ల నిర్మాణంకోసం వినియోగిస్తారు.

1943-44 సంవత్సరంలో 43 కోట్ల 77 లక్షల నిలవ ఏర్పడెననియు, ఇది అంచనావేయబడిన మొత్తంకన్న 7 కోట్ల 73 లక్షలు అధికమనియు చెప్పిరి. ఈ నిలవలో 32 కోట్ల 27 లక్షలు ఇండియా ప్రభుత్వ ఆదాయమునకు చేర్చబడును. మిగత మొత్తం 11 కోట్ల 50 లక్షలు రైల్వే రిజర్వుకు చేర్చబడును.

రైల్వే కన్వెన్షను కమిటీవారి సిఫార్సు ననుసరించి ఈ సంవత్సరం యుద్ధకార్యాలవల్ల ఏర్పడిన హెచ్చు తరుగుదలను భర్తీచేయుటకు డిప్రీసియేషను ఫండుకు మరి 4 కోట్లు చేర్చుటకు తీర్మానింపబడినది. ఈ విధంగ ఈ ఫండుకు ఈ సంవత్సరం 15 కోట్ల 86 లక్షలు చేర్చబడును. వీటితో డిప్రీసియేషనుఫండులోనిలవ 87 కోట్ల 93 లక్షలు, రైల్వేరిజర్వుఫండులో నిలవ 20 కోట్ల 85 లక్షలు నుండును.

1944-45 సంవత్సరంలో 52 కోట్ల 21 లక్షల నిలవ ఏర్పడునని అంచనా వేయబడినది.

అక్షరాజ్యాలపై ఆర్జెంటైనా యుద్ధము ప్రకటిస్తుందా?

మంత్రిమండలినుండి ముఖ్యుల రాజీనామా

మాంటివిడియో, ఫిబ్రవరి 15:—

ఆర్జెంటైనాలో ప్రతిష్టంభన ఏర్పడింది. విదేశాంగనీతి విషయంలో కలిగిన భిన్నాభిప్రాయములవలన మిత్రమండలిలో ముఖ్యులు రాజీనామాల నిచ్చిరి. అధ్యక్షుడు రాజీనామాల నింకా అంగీకరించలేదు.

అక్షరాజ్యాలపై యుద్ధం ప్రకటించే విషయాన్ని ఆర్జెంటైనా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ప్రభుత్వ వాణిజ్యశాఖ నొకదానిని అక్షరాజ్యశక్తులు ఇటీవల ముంచినవి. అది కారణంగా యుద్ధం ప్రకటించవలెనని ఆర్జెంటైనా సంకల్పమని వినికిడి.

జపాను గూఢచారులై ప్రవర్తించినందుకని 8 మంది జపానువారిని రోసారియోలో అరెస్టు చేసినట్లు ఆర్జెంటైనా రేడియోలో ప్రకటించారు.

ఇండియా మిత్రమండలి పక్షమున నున్నది

హాలీవుడ్,(కాలిఫోర్నియా) ఫిబ్రవరి 15:—

గతవారము హాలీవుడ్ విచ్చేసిన సర్. ఆర్. ఎస్. శర్మగారు విదేశాంగ సంబంధముల కమిటీ సభలో ఉపన్యసించెను. సోమవారమునాడు విశ్వవిద్యాలయ మహాసంఘములో ఉపన్యసించెను. మిత్రమండలి దేశముల కుటుంబములో భారతదేశస్థానమును ఆయన వివరించెను. 20 లక్షల భారతీయులు సేనలో చేరుటవల్లను, 60 లక్షల స్త్రీలు పురుషులు ఫాక్టరీలలోను, పొలములలోను పనిచేయుచుండుటవల్లను భారతదేశము జాతి మత రాజకీయ వివక్షతలేకుండ మిత్రమండలి పక్షమున నుండెనను విషయము ఋజువగుచున్నదని శర్మగారు చెప్పిరి.

రాయిటరు విలేఖరితో మాట్లాడుచు, భారతదేశము విషయమై అమెరికావారు గైకొనుచున్న శ్రద్ధకు శర్మగారు సంతసము వెలిబుచ్చిరి. వారివలె ప్రభువుపై భారతీయుల కిదివరకే కలిగిన అభిమానముగూర్చియు, ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనమును వారివలె పరిష్కరించునని భారతీయులు పెట్టుకొన్న నమ్మకములను గూర్చియు నేను చెప్పుమాటలను అమెరికనులు సంతోషాంతరంగములతో వినుచున్నారు.

నాయకులపై నిజాంప్రభుత్వనిషేధం

హైదరాబాదు, ఫిబ్రవరి 16:—

6 నెలలవరకు వరంగలు జిల్లాలో నివసింపరాదు, వరంగలు జిల్లాలోనికి ప్రవేశింపరాదు అని నిజాం ప్రభుత్వమువారు 25 వ హైదరాబాదు జే. ర. నిబంధన ననుసరించి హామిదుల్లాఖాన్, రామనాథన్, సయ్యద్ ఇబ్రహీం గారలపై ఉత్తరువు జారీచేసిరి. ఉత్తరువు ననుసరించి ఈముగ్గురు కార్మికోద్యమములలో పాల్గొన వీలులేదు. రాజకీయ, కార్మిక సంబంధములగు ఉద్యమములను సాగించుచున్నవారితో ఉత్తర ప్రత్యుత్తరములు గూడ జరుప వీలులేదు. (స్వ వి)

మిల్లునూలుధర తగ్గించారు

బొంబాయి, ఫిబ్రవరి 15 —

టెక్స్‌టైలు కంట్రోలుబోర్డువారి సిఫార్సుల ననుసరించి మిల్లునూలు చిల్లర అమ్మకం ధరను తగ్గించుటకు నిశ్చయింపబడినది. నూలుమీద ముద్ర వేయబడినటువంటి మిల్లు డెలివరీ గరిష్ఠ నిర్ణీతధరగాని, మిల్లు సప్లయి కంట్రాక్టు రేటుగాని ఏది తక్కువగాఉంటే దానిమీద నూటికి 15 వంతుకంటె ధర హెచ్చించి ఏ చిల్లర వర్తకుడున్నూ మిల్లునూలును అమ్మకూడదు. ఇదివరలో నూటికి 20 వంతు హెచ్చుచేయవచ్చునని ఉండెను. కాని, ఇప్పుడు అది నూటికి 15 వంతు రేటుకు తగ్గింపబడెను.

అఖిలపక్ష సమావేశం

అలహాబాదు, ఫిబ్రవరి 15:—

ఈనాళ ఉదయం యిక్కడికి వచ్చిన శ్రీ రాజా నరేంద్రనాథ్‌గారు అఖిలపక్ష సమావేశం గూర్చి యీ దినం మధ్యాహ్నం పండిత మదనమోహన మాళవ్యాగారితో దీర్ఘచర్చ జరిపిరి.

ఒంగోలు పశువులు బ్రేజిలుకు తగియున్నవి

ద. అమెరికా ఇండియా హైకమిషనరు సూచన

రమోడీజనీరో, ఫిబ్రవరి 15:—

ద. అమెరికాలో భారత కేడుకమిషనరుగానున్న జాల్ మోడీగారు బ్రేజిలులో పదివారముల పర్యటన ముప్పుడే ముగించిరి. అచ్చట ఆయన బట్టలమిల్లులను, ఇనుపపాత్రలను, గోధూములను, ప్రత్తి, జనపనార పండించు పొలములను చూచెను. బోనస్ ఎయిర్సునందలి తన మకాముకు ఆయన తిరిగివెళ్లుచున్నాడు. వారిట్లు చెప్పిరి:—

భారతదేశ పశువులకు, ముఖ్యముగా ఒంగోలు, గుజరాత్ పశువులకు బ్రేజిలులో చాల గిరాకియున్నది. ఉష్ణదేశమున బ్రేజిలుకు బక్కభారతదేశ పశువులుమాత్రమే తగియున్నవి. బ్రేజిలువారు భారతదేశమునుండి కొత్తపశువులు లెప్పించుకొనగోరుదురు. కాని భారతదేశ పశువులను దిగుమతి చేయరాదను చట్టము యీకను అమలులో నున్నట్లు కనబడుచున్నది.

ఇండియా దక్షిణ అమెరికాలమధ్య వ్యాపారము పెంపొందు నవకాశము కలదని మోడీగారు తలచుచున్నారు.

టాంగుబజారుకు నైరృతిగా జపానుసేన

బర్మాలో కాజాంగాను చైనాసేనలు ఆక్రమించెను

ఢిల్లీ, ఫిబ్రవరి 15:—

టాంగుబజారుకు నైరృతిగా ఒక ప్రదేశమును ఫిబ్రవరి 14 తేదీన చాలా తీవ్రయుద్ధముచేసి విశేషంగా నష్టపడి జపానుసేన ఆక్రమించినదని మిత్రమండలియొక్క ఆగ్నేయ ఆసియా సైనికాధిపతి ప్రకటించెను.

చంకింగునుండి ఆదివారంనాడు చైనాప్రభుత్వం యుద్ధవార్త ప్రకటన యొకటి యిట్లు చేసెను:— ఉత్తరబర్మాలోనున్న చైనాసేన "టైభాంగా" అను ప్రదేశమును ఆక్రమించిన పిమ్మట, సోమవారమునాడు, "కాజాంగా" అనే ప్రదేశమును కూడా ఆక్రమించెను.

టాంగుబజారు ప్రాంతంలోనికి జపాను విమానాలు విశేషంగా వచ్చినవి. కాని, మిత్రమండలి ఫైటరు విమానాలు వెళ్లి వానిని తరిమివేసినవి.

జపానుసేనల మకాములకు పోయే రస్తాలమీద మిత్రవిమానాలు విశేషంగా బాంబులు వేయుచున్నవి. (అ.ప్రె.)

కోర్టు ధిక్కార నేరం

భాగల్‌పూరు మేజస్ట్రేటు క్షమాపణ

పాట్నా, ఫిబ్రవరి 15:—

అజాగ్రత్త అనేది కనుపడుతున్నదికాని, బుద్ధిపూర్వకంగా హైకోర్టు ఆజ్ఞలను ధిక్కరించ నుద్దేశంలేదనీ, పైగా తానుచేసినపనికి క్షమాపణకూడా చెప్పియుండటంచేత, భాగల్‌పూరుమేజస్ట్రేటు ఆర్.ఎన్. లైన్సుగారికి పాట్నా హైకోర్టువారు జారీచేసిన ఉత్తరువును రద్దుచేసిరి. యు. ప్రె

లండను, ఫిబ్రవరి 15:—

పెన్సిహెచ్ ఫెరన్‌లీగారు, బ్రిటిషు బ్రాడుకాస్టింగు స్టేషనుయొక్క ఇండియా పబ్లిసిటీ ఆఫీసరుగను, పబ్లికు రిలేషన్సు ఆఫీసరుగను నియమింపబడిరి. వీరు రెండు వారాలలో ఢిల్లీకి పోదురు.

సోలమన్సులో యుద్ధకాండ సమాప్తి?

గ్రీనుదీవుల ఆక్రమణ

లండన్, ఫిబ్రవరి 16:—

బూగన్‌విల్లీ ఉత్తరపు కొనవగల గ్రీన్ దీవులను సోమవారంనాడు అమెరికను, న్యూజీలాండు సేనలు ఆక్రమించినవి. రాబాల్ నుండి 120 మైళ్లు తూర్పుగావస్తే, గ్రీన్ దీవులను చేరగలవు.

ఈ దీవుల ఆక్రమణతో జనరల్ మెక్ ఆర్థర్ అభిప్రాయంలో, సోలమన్సులో యుద్ధకాండ సమాప్తి అయినట్లే. ప్రస్తుతం సోలమన్సులో వున్న 22,000 మంది జపాన్ సైనికులు ఇక బహు ఇరకట పడిపోతారు. శత్రుబలములను పార్శ్వభంగంజేసి మిత్రబలములు ముందుకు సాగివచ్చినవి. శత్రుసైనికులిక పస్తుమాడి చావవలెను లేదా 'శరణు' అనవలెను.

నౌకాబలముల తోడ్పాటుతో మిత్రబలములు గ్రీన్ దీవులలో దిగినవి.

కొత్త ఫాసిస్టు న్యాయ విచారణ సంఘం

ఇటలీరాజు, బొడోగ్లియో ప్రభృతుల విచారణ

జూరిక్, ఫిబ్రవరి 16 :

కొత్త ఫాసిస్టు న్యాయవిచారణ సంఘం ఇటలీరాజు విక్టరు ఇమాన్యుయల్‌ను ఇంబ్రో రాకుమారుని రాజకుటుంబంలోని యితరులను, మార్షలు బడోగ్లియో, మార్షల్ గ్రాజియానీ, పెన్సీ అను వారిని త్వరలో పరోక్షముగా న్యాయవిచారణ చేయనున్నదని ఇటలీ న్యాయజర్నాండు సరిహద్దుమండి వార్త తెలుస్తున్నది. మార్షలు బొడోగ్లియోకు మరణశిక్ష నొసగాలనికూడా అప్పుడే ఒక పత్రిక వ్రాసినది. (రాయిటర్)

పాప్లలో దిగ్బంధంలో నున్న నాజీసేనలు

విడుదల చేయుటకై మాన్‌స్టీను ప్రయత్నాలు

స్కాడ్ వైపుకు సోవియటు పురోగమనం

మాస్కో, ఫిబ్రవరి 15:

లెనిగరోడ్కు పాప్లప్రాంతాన అన్ని వైపుల ముట్టడింపబడియున్న శత్రుసేనల స్థితి నానాటికి విషమించుచున్నది. ఈ సైనికదళములను ఏవిధముగనైనను విడిపించుటకై ఈ వలయమునకు 20 మైళ్ల దూరమున నున్న జెనరలు మాన్‌స్టీను సేనలు గట్టి ప్రయత్నములు సలుపుచున్నవిగాని అన్ని ప్రయత్నములును విఫలమగుచున్నవి. పరిస్థితులు ఆశాజనకముగ లేకున్నను జెనరలు మాన్‌స్టీనుగారు తన ప్రయత్నిం మానుటలేదు. నిన్నటిదినం వీరి సేనలు గావించిన తిరుపదాడుల ఫలితంగ కొండప్రదేశం వారి స్వాధీనమైనదిగాని నేటిదినం రష్యాసేనలు అడ్డుతగిలి శత్రుసేనల ముందుకు సాగనివ్వకుండునట్లు చేసినవి. ఈ వలయములో 10 జర్మను డివిజనులు చిక్కుకొనియున్నవి. ఇంతవరకు రష్యనులు ఆక్రమించుకొనిన ప్రదేశాలలో 20 వేలమంది సైనికులు మరణించిరి. ఈ వలయములో కనీసం 30 వేలమంది గాయపడిన సైనికులు మరణించిన సైనికులు వుండవచ్చునని అంచనా వేయబడుచున్నది. పెక్కుమంది ఖైదీలుగ పట్టబడిరి. ఈ విధంగ ఈ పది డివిజనులలో సగంవంతుమందే నిలవియున్నారని జెప్పవచ్చును- కార్నునపతనంతో ఈ డివిజనుల నిచ్చిన్నం అగునని మనుచున్నట్లు తోచుచున్నది.

ఉత్తరరంగంలో నూరుమైళ్లు ముఖమున రష్యాసేనలు స్కాడ్‌వైపునకు పురోగమనం సాగిస్తున్నవి. ఒకదళం లూగానుకి దక్షిణముగ నడచుచు స్కాడ్‌వుస్టరగూరా రష్యాల మధ్య నున్న డనోరైల్వే జంక్షనుపై దండయాత్ర ప్రారంభించినది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:—

ప్యాసెంజర్ రైల్వే టిక్కెట్ల రేట్లలో 1944 ఏప్రిల్ ఒకటవ తేదీనుండి నాల్గవవంతు హెచ్చింపు జరుగుతుంది. పట్నవాసాల చుట్టుపట్ల ప్రాంతాలకు అనువర్తించే సీజను టిక్కెట్ల రేట్లల్లో హెచ్చింపు వుండదు.

ఈ విధంగా అదనంగా వచ్చే ఆదాయం ప్రభుత్వపు మామూలు ఆదాయం క్రింద జమకట్టబడదు, కేవల రైల్వేల సొంత ఆదాయం క్రింద లెక్కకురాదు.

రైల్వేబడ్జెటులో 1943-44 సం॥మునకు సరిచూడబడిన అంచనాలలో 43.77 కోట్లు మిగులును, 1944-45 సం॥నకు రూ 52.21 కోట్లు మిగులు సూచింపబడెను.

1943-44 రైల్వేజాబు అంచనాలు మిగులు గడచిన వత్సరంకన్న 1.30 కోట్లు తక్కువయు, మొదటి అంచనాకన్న 7.72 కోట్లు హెచ్చున్ను గలదు.

వెనుకటిలాగా ఏడుమాసాలకే 15 పరసెంటు చొప్పున గాక సంవత్సరం పొడుగూతా బొగ్గుపై నూటికి 20 సర్ చార్జీ విధించుచున్నారు.

సర్ ఎడ్వర్డు బెంథాల్ కథనం ప్రకారం రైల్వే బడ్జెట్‌లో ఆదాయవృద్ధి, వ్యయం నానాటికి పెరుగుదల, రైళ్లపైన దినదినానికి అధికమవుతూ వుండే ఒత్తిడి కనిపించినవి. మునుపటికన్నా రైలు ఇంజన్లుగాని, రైలుబండ్లుగాని ఏమీ యెక్కువ కాలేదు. వాగన్ల వృధాకూడా బహుస్వల్పం. అయినప్పటికీ ఈ సంవత్సరం మొదటి ఆరుమాసములలో దాదాపు 12 వ భాగం అధికంగా సామగ్రి రవాణా, దాదాపు మూడవభాగం అధికంగా ప్రయాణీకుల రైళ్లు నడక జరిగింది. అధికంగా నడిచిన పాసెంజర్ రైళ్ల మైళ్లు చాలాభాగం సాధారణ ప్రజలు (యుద్ధసంబంధంగా కాకుండ) ప్రయాణం చేసినవే. ఇకమీద, ప్యాసెంజర్ బండ్లలో మామూలు ప్రయాణీకుల ఒత్తిడి అధికంగా వున్న తావులలో, యుద్ధసేవ ప్రయాణీకుల నిమిత్తం బస్ సర్వీసు ఏర్పాటు చేయవలెనని అధికారులు యోచన జేస్తున్నారు. అవసరం లేకుండా ప్రయాణాలు చేయకుండా చేసే ప్రబోధం మరింత హెచ్చుగా ఇకపైన జరుగుతుంది.

రైలుబండ్లు, కొత్తవాగన్లు ఇంజన్లు, వాగన్లు తయారుచేయడంలో అనుకున్నంతగా కంటె ఆలస్యం కావడం సంభవించింది. కాని ప్రస్తుతం మీటర్‌గేజి, బ్రాడ్‌గేజి రెంటికీ ఇంజన్లు తయారై వస్తున్నవి. మార్చి 31 లోగా బ్రాడ్‌గేజికి 105, 1900 వాగన్లు, మీటర్‌గేజికి 214 రైలుబండ్లు, 290 వాగన్లు తయారవుతవి. వచ్చే సంవత్సరం 284 బ్రాడ్‌గేజి బండ్లు,7824 బ్రాడ్‌గేజివాగన్లు 288 మీటర్‌గేజి బండ్లు, 10,625 మీటర్‌గేజి వాగన్లు తయారవుతవి.

రైల్వే వర్కుషాపులలో మందుగుండు సామగ్రి తయారుచేయడం తగ్గించి, క్రమంగా తిరిగి నాటిని మామూలు రైల్వే ఇంజనువాగన్ల మరమ్మతుకు వినియోగం చేసే ఏర్పాటులు జరుగుతున్నవి.

బెంగాలు-నాగపూర్, బెంగాలు-అస్సాం, ఈస్టిండియా రైల్వేలలో మొత్తం 750 మైళ్లే రైలుమార్గం అదనంగా వేస్తున్నారు. అదనంగా నాన్నా మధ్య ప్రాంతంలో నాలగవ రైలుమార్గాన్ని కొత్తగా వేస్తున్నారు. ఈ సంవత్సరంలో మొత్తం 13 రైలుమార్గములలో గండ్లు పడినవి.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నోటీసు

కాళహస్తిలో మహాశివరాత్రి ఉత్సవము

యుద్ధపరిస్థితులవలనను, రైళ్ల రాకపోకలు మితిపరుపబడుటవల్లను, కాళహస్తిలో జరుగు మహాశివరాత్రి ఉత్సవమునకుగాను పోవు యాత్రికుల సౌకర్యార్థమై ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారు ప్రత్యేకవసతులు యేర్పాటు చేయజాలరు. రైల్వేచార్జీలలో యేమార్పులు తగ్గింపు చూపబడదు.

మామూలు రైలుబండ్లలోని స్థలమునకు సరిపోవునంతవరకు టిక్కెట్లు జారీచేసిన తరువాత ఖాళీగ నిలిపివేయబడును గావున ప్రజలకు కలు సౌకర్యముకొరకే కాళహస్తికి యీ ఉత్సవమునకై ప్రయాణము చేయవలదని సలహా యొసంగబడుచున్నది.

పిల్లవాడు కనపడుటలేదు

12 సం॥రముల వయస్సుగల నాకుమార్డు రేగటి నాగేశ్వరరెడ్డి నంద్యాల మునిసిపల్ హైస్కూలులో 2వ ఫారం చదువుచుండి, గత 14 రోజులనుండియు కనపడుటలేదు. అతడు కన్పించినయెడల దయచేసి నాకు దెల్పినవారికి రు 50/- బహుమానం ఇవ్వబడును.

గుర్తులు:—కుడిముక్కుకు కుట్టినరంధ్రము, లేదు చెవులకు రంధ్రములు, కంటిదగ్గర దెబ్బబేము, ఎడమచెవిపైని కుట్టినరంధ్రము, ఎడమ దౌడకు తెల్లనిదగ్గు గలదు. పల్చటి, కొద్దిగా ఎర్రటి ఛాయవాడు. రేగటి సుబ్బారెడ్డి, గ్రామమునసబు, పెసరవాయి గ్రామము, బండి ఆత్మకూరుపోస్టు, నంద్యాలతాలూకా కర్నూలుజిల్లా.

నూతన జీవితం అనుభవించండి

శాంతి అశోకలో, అందులోని రసాయన వస్తువులతో పాటు, స్త్రీలను ప్రత్యేకంగా వచ్చే వ్యాధులను పోగొట్టడానికి పూర్వంనుంచీ ఉపయోగింపబడుతూవున్న దేశీయ ఓషధి అశోక కూడా చేరివున్నది. స్త్రీయొక్క ఆరోగ్యాన్నీ, అందాన్నీ అన్యాయంగా బలిగొనే చిన్న వ్యాధులమంచీ బయట పడడానికి శాంతి అశోక మీకు తోడుపడుతుంది. శాంతి అశోక మీకు మంచి ఆరోగ్యమూ శక్తీ యిచ్చి సంపూర్ణ ఆరోగ్యం కలిగి వున్నామనే విశ్వాసం కలిగిస్తుంది.

శాంతి అశోక

ఉత్తమ గర్భాశయ రోగనివారిణి

శాంతి కుటీరం, తణుకు, ప. గోదావరి

పోర్ ఏజెంట్లు:—శ్రీ కృష్ణా సర్వీస్ స్టోర్స్, తణుకు

SAK.7 T6

నోటీసులు

బెజవాడ జి॥ ముం॥ కోర్టు
P. S. C. 855/1943

వాది:—కొమరుపి బసవమ్మ.

ప్రతివాదులు:—పువ్వుల వెంకటేశ్వరరావు వగయిరాలు.

ఈనెంబరులో వాదిపేర ప్రతివాదులు ప్రాయించి యిచ్చిన ప్రామిసరీ నోటు బాకీని రాబట్టుకొనుటకు దావాను దాఖలు చేయగా యీనెంబరులో 3 వ ప్రతివాది యగు వాకిళ్ల నాగమ్మకు నోటీసునిమిత్తం 28-2-44 తేదీకి వాయిదా వేశారు. గనుక సదరు 3 వ ప్రతివాదికి ఏమైనా ఆక్షేపణలు వున్నయెడల వాయిదా రోజు ఉదయం 10 గంటలకు కోర్టుకు హాజరై కోర్టువారితో మనవి చేసుకోవలసినది. లేనియెడల కోర్టు వారు మీ యెక్సుపార్టీని ఆర్డర్లును ప్యాసు చేసెదరు.

బొడ్డుపాటి సూర్యనారాయణ,
వాది తరఫు వకీలు, బెజవాడ.

మాకొట్లలో కృష్ణాజికుమార్డు జూట్ మల్ జీతముకువుండి సమస్తాగా పని చేయుచూ డబ్బు అపహరించుచూ కొట్టు పనులు సక్రమంగా నెరవేర్చక చెడగొట్టుచూ యిష్టమువచ్చినట్లు ప్రవర్తించుచున్నంతలో మేము ఆయనను 31-3-43 తేదీన మా కొట్లోనుంచి తీసివేసి ఉద్యోగం నుండి తొలగించినాము. ఆలగాయుతు ఆయనకు మా కొట్టుతో యెట్టి సంబంధమున్నూ లేదు. ఇట్టిస్థితిలో సదరు జూటు మల్ మాకొట్టువారిని నష్టపర్చవలెననిన్ని తాను అక్రమలాభం పొందవలెననిన్ని దురుద్దేశ్యముతో మాకపులుదార్ల వద్దకు మక్తాలు వసూలు యివ్వవలసినదిగా తిరుగుచున్నట్లు తెలియుచున్నది. అట్లు వసూలుచేయుటకు ఆయనకు యెట్టి హక్కున్నూ లేదు. ఆయనకు మాకొట్టుతాలూకు మక్తాలుగాని బాకీలుగాని యేమియు చెల్లించగూడదు. అట్లు యేమైనా చెల్లించినచో అవి యేమియు మా కొట్టువారిని బైండుచేయవు. కాబట్టి యెల్లరకు తెలియచేయడమైనది.

శేట్ జుహారాజి జసరాజ్
కొట్టువారు, తెనాలి, 10-2-44.

బెంగాల్ నాగపూర్ రైల్వే

ఇండియన్ రైల్వేస్ ఆక్టు 77, 140 సెక్షనుల క్రింద క్లెయిములను గురించి నోటీసు.

ఇందుమూలముగా యెల్లరకును తెలియజేయున దేమనగా, జంతువులుగాని, వస్తువులుగాని, పోయినందుకుగాని, నష్టమైనందుకుగాని, అధికపుచార్జీల వాపసుకుగాని, ఇంకను తదితర క్లెయిములకు బెంగాల్ నాగపూర్ రైల్వే, కలకత్తా, ఏజంటు అండ్ జనరల్ మానేజరుకు వ్రాసికొనుటకు బదులు ఈక్రింద తెల్పిన అధికారికి వ్రాసికొనవలెను.

ది క్లెయిమ్స్ ఆఫీసర్,
బి. యన్. రైల్వే,
నెం. 1, రాయల్ ఎక్ఛేంజ్ప్లేస్, కలకత్తా.

పైవిభాగమున జారీచేసిన ఏ నోటీసుగాని ఇండియన్ రైల్వేస్ ఆక్టు 77, 140 సెక్షనుల క్రింద బి. యన్. రైల్వే పరిపాలకవర్గము మీద జారీచేసిన నోటీసుకు సమముగ భావింపబడును.

డబ్ల్యు. ఆర్. ఫిజెరాల్డు,
ఏజంట్ అండ్ జనరల్ మానేజరు.

రెండవ నోటీసు

విజయనగరం మ్యునిసిపల్ ఆయుర్వేద వైద్యశాలకు తే 31-3-1945 దీతో అంతమైన కాలమునకు ఆయుర్వేద మందులు వగైరాలు సరఫరా చేయుటకు టెండర్లు తే 28-2-44 దీ వరకు కోరబడుచున్నవి.

(2) విజయనగరం మ్యునిసిపాలిటీ పశువుల డిపోకు తే 31-3-45 దీతో అంతమైన కాలమువరకు వరిగడ్డి, చిట్టు, తవుడు, పులవలు యినుప యిరుసులు నార్వగైరా యితర సామానులు సరఫరా చేయుటకు టెండర్లు తే 28-2-44 దీ వరకు కోరబడుచున్నవి. యితర వివరములు విజయనగరం మ్యునిసిపల్ హెల్త్ఆఫీసరుగారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

మున్సిపల్ ఆఫీసు, విజయనగరము. తే 25-1-1944. } వై. గురు రెడ్డి, మున్సిపల్ కమిషనరు.

బహిష్టు డౌండువల్ల నిలిచిపోయిన "దుష్టప్రవర్తిని" ఒక్కదినములో గుణపరిచి, ఋతుస్రావమును యథాప్రకారం చక్కబడచును. ఖరీదు రు 2/8 పోస్టేజి అ.12. "గర్భనిరోధి" "పర్వతి" శాశ్వతమునకు రు 3 తాత్కాలికం రు 1-8 పోస్టేజి అ.12
Kaviraj R. CHAKRAVORTY. (A. P. M.)
24, Debendra Ghose Road, Calcutta.

ఘనసారమందిని
ఎరుపు, పసిమి, లెలుపుగల శరీరము, చూర్ణపు మంట, స్త్రీల కనుమద్యాధులకు పక్షాయుధం. అనుపానమునకు చందిని అత్తరు సహా శెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-0.
పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేద నిలయం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.
మదరాసు బ్రాంచు:—7, కీళమొదలితెరువు, బ్యాంకు, పెద్దిట్టు జంక్షన్ ఎదురుగ.

గంటల పంచాంగం

స్వభాను సం॥ మాఘ బ॥ అష్టమి 1944 సం॥ ఫిబ్రవరి 17 గురువారం

సూ॥ అ రా 9-7 విశా ఉ 7-20 వర్జ్యం ఉ 11-32 ల 1-9 కు.

బ॥ నవమి ఫిబ్రవరి 18 శుక్రవారం

సూ॥ వ రా 8-22 అనూ ఉ 7-41 జ్యేష్ట చె 7-21 వర్జ్యం మ 1-13 ల 2-48 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మాఘ బ॥ అష్టమి
గురువారము

యుద్ధనిధి వసూళ్లు

అనవసరముగ వ్యాప్తియందున్న చలామణిని తగ్గించుటయను పేరుతో అధికారవర్గ మనుసరించుచున్న చర్యలగురించి భారత శాసనసభలో మొన్న ముఖ్యముగ రెండు ప్రశ్నలు వచ్చినవి. వానిలో ఒకటి, యుద్ధ నిధులకు విరాళములనియు, ఋణపత్రము లనియు వేర్వేరు పేర్లతో అధికారులు ప్రజలనుండి చేయుచున్న వసూళ్లను గురించి. రెండవది, బ్రిటిషుప్రభుత్వ ఋణపత్రముల హామీపై ఈ దేశమున విస్తారమగు నగదును వ్యాప్తిలోనికి దెచ్చుపద్ధతిని గురించి. ఈ రెండునుగూడ, ప్రజాజీవితమును ఇటీవల తీవ్రముగ కలవరపరచుచున్నవి. అందుచే నీ విషయమై ప్రజలలో వ్యాపించియున్న అలజడిని తొలగించుటకు ప్రభుత్వ సభ్యుడు ప్రయత్నించి యుండవలసినది. కాని ఆర్థికసభ్యుని సమాధానమున నట్టి ప్రయత్న మెద్దియు గనుపింపక పోవుట శోచనీయము.

యుద్ధనిధి వసూళ్లనుగురించి ఆర్థిక సభ్యుడు సమాధాన మిస్తూ, చలామణీవ్యాప్తిని తగ్గించుటకోసం, ప్రజలలో పొదుపరితనమును, ఆర్జిదాయమును నిలువచేసుకొనుట అలవాటును ప్రోత్సహించుటవసరమని అన్నారు; చిన్న ఆసామీలలో ఇట్టి అలవాటును వ్యాపింపజేయుటకుగాను, కేంద్రప్రభుత్వమువారు కొంత సిబ్బందిని నియమింపచున్నారని గూడ తెలియజేశారు. పొదుపరితనం, యుద్ధనిధి విరాళముకొరకే గాక, స్వతస్సిద్ధముగ గూడ వాంఛనీయమగు లక్షణం. అట్టి లక్షణమును ప్రోత్సహించు విషయమున భిన్నాభిప్రాయములకవకాశమే లేదు. కాని ప్రజలిపుడు ఆక్షేపించునది, యుద్ధనిధి వసూళ్లకు అధికారులనుసరించుచున్న నిర్బంధపద్ధతులను గురించి గాని, "పొదుపరితనమును" ప్రోత్సహించు సిద్ధాంతమునుగురించి గాదు.

ఇతరరాష్ట్రముల విషయ మెటులున్నను, ఈ రాష్ట్రమున, అందు ముఖ్యముగ తెలుగుజిల్లాలయందు అధికారులనుసరించుచున్న నిర్బంధ వసూళ్లు పేద ప్రజలకు, అందు ముఖ్యముగ గ్రామీణులగు వ్యవసాయకుల కెంత దుర్భరముగనున్నదియు, దెల్లరెరింగినదే. రంగయ్యనాయుడు భారత శాసనసభలో తమ ప్రశ్నయందు సూచించినట్లు - రైతు విస్తీర్ణమును బట్టి యకరమునకు కొంత మొత్తము వోప్పున యుద్ధనిధికి విరాళ మొసగవలెను; పండినచో, ఫలసాయమును బట్టిపుట్టి 1-కి అధికారులు నిర్ణయించిన మొత్తము చెల్లింపవలెను. భూములు అమ్ముకొని పత్రములురిజిస్టరు చేయుటకు రిజిస్ట్రేషను ఆఫీసునకు జనుచో, అక్కడ యుద్ధనిధికి వేరే ముడుపు చెల్లింపవలెను. రైతు ఇట్టి విరాళముల చెల్లింపగలడా లేడా యను విచక్షణ లేదు. ఎంత చిన్న రైతైనను సరే ముందుగ చెల్లించి తీరవలసినదే. ఇచ్చిన సొమ్మునకు రసీదు లుండవు. ఇక జిల్లాబోర్డులు మొదలగు సంస్థలలో సిబ్బంది నుండి వసూలుచేయు మొత్తములు నెల జీతములను మించుచున్నవి. "ఊరుమీద ఊరుపడినా కరణం మీద కాసుపడదను"నట్లు ఈ నిర్బంధపు వసూళ్లు మొదలగునవన్నియు ఇతరులకే గాని, హెచ్చు వేతనములననుభవించుచు హాయిగ జీవితములగడుపుచుండు ప్రభుత్వోద్యోగులు కెట్టి వసూళ్లనులేవు. అందుచే, నిర్బంధపు వసూళ్లవలన కష్టము వారికి తెలియుటయేలేదు.

అదిగాక, ఈ వసూళ్లను రాష్ట్రీయ ప్రభుత్వ పరిపాలనాశాఖలకు అప్పగించుటవలన, ఉద్యోగశాఖలయందు అవి నీతి వర్ధనగూడ అధికమగుచున్నది. రాష్ట్రీయప్రభుత్వమున కీవిషయము దెలియనిదిగాదు. ఉద్యోగుల నొకసారి అవి నీతిచర్యలకు దిగనిచ్చిన యెడల, తరువాత గూడ వారట్టి పద్ధతులకే యలవడిపోవుట సహజము. అందుచే నీ వసూళ్లను ప్రభుత్వ పరిపాలనాశాఖలనుండి తప్పించి ఇందుకు ప్రత్యేకముగ నిబ్బందిని నియమించుకొనవలెనని మేమిదివరకు సూచించియుంటిమి. ఇట్టి సిబ్బందిని నియమించు విషయమును కేంద్రప్రభుత్వము వారాలోచించుచున్నారని ఆర్థికసభ్యుడిపుడు వెల్లడించుట ముదావహము. కాని రాష్ట్రీయ ప్రభుత్వమున కికమీద ఏ వసూళ్లవని నంటగట్టమని ఆతడు చెలుపలేదు. అందుచే, రాష్ట్రీయ పరిపాలన శాఖలద్వారా వసూళ్లసాగించుటవలన గలుగు చెడుఫలితములకును, ప్రజలలో వ్యాపించుచున్న అలజడికిని, కేంద్ర ప్రభుత్వము తన బాధ్యతను తప్పించుకొనజాలదు.

అసలీచలామణి చిక్కులన్నియు, బ్రిటిషు ప్రభుత్వము నుండియు అమెరికానుండియు నగదు పుచ్చుకొనకుండ ఋణపత్రముల మాత్రము అంగీకరించి వారి తరఫున నీ దేశమున జరుగుచున్న యుద్ధవ్యయముల నన్నిటిని, నగదులో చెల్లించుటకు భారతప్రభుత్వము పూచీపడుటచే సంభవించినవి. ఈ విధముగ వెచ్చించు మొత్తములకు ఏదో యొక పరిమితి యుండవలెను. లేనిచో, దేశముఖ్‌గారు దెలిపినట్లు ఇట్టిచిక్కులు తప్పవు.

అట్టిపరిమితి నేర్పరుచుటవలన, ఈ దేశము మిత్రరాజ్యముల కొనర్చగల సహాయము తగ్గిపోవునని ఆర్థికసభ్యుడు గావించు వాదనకెట్టి ఆధారమును గనుపింపదు. బ్రిటను అమెరికాలకు అపారమగు వెండి బంగారు లోహ సంపద గలదు. వాని నీ దేశమునకు విక్రయింపవచ్చును. సంగ్రామ మారంభమైన పిదప కొన్నివత్సరములవరకు అమెరికా ఇతర మిత్రరాజ్యములయెడల నిట్టి పద్ధతినే అనుసరించెను. కనుక భారత దేశ మిపుడటుల గోరుటయందు తప్పేమియు గనుపింపదు. అది వీలుగానిదో, బ్రిటను అమెరికా లీ దేశమునకు కావలసిన యంత్రసామగ్రిని ఎగుమతి చేయవచ్చును. ఆ పద్ధతి వలన నీదేశమున నూతనపరిశ్రమల నెలకొల్పుకొని, ప్రజోపయోగకరమగు వస్తుసంపద నుత్పత్తిచేసుకొనవచ్చును. దానితో "అనవసరమగు చలామణి" సమస్యగూడ చాలవరకు తొలగిపోవును. లేనిచో ఈ దేశమునుండి జపానుపై సంగ్రామ ప్రయత్నములు అధికమైన కొలదియు, 'ఇన్‌ఫ్లేషను' సమస్య మరింత తీవ్రమై పరిస్థితులు మరింత క్లిష్టమగుట నిశ్చయము.

రాష్ట్రములో ఆహారధాన్యముల కొరత

చీరాల: పొత్తములకొలుకు ధాన్యం బస్తా 13-22 రూ. వరకు పెరిగినట్లునూ, అందునను సరించి బియ్యం బస్తా 45/- వరకు పెరిగిందనీ తెలియుచున్నది. మధ్యతరగతివారూ, బీదలూ అల్లాడుచున్నారీ విపరీత ధరలను గమనించి.

వంటచెరుకు టన్ను 42-8-0, వరకు పెరిగింది. కట్టెల యిబ్బంది యింకనూ తగ్గలేదు. చీరాల ప్రజలు చాల అవస్థల పాలగుచున్నారు.

కడప: ధాన్యం ధరను నిర్ణయించుమని జిల్లా కలెక్టరుగారు 10 తే వుత్తరువుచేసినారు. సెం 24 రు ధాన్యం, రాజంపేట తాలూకాలో 100 రూ. ఇతర తాలూకాల్లో రూ 105/- నిర్ణయించినారు. రైతుల అమ్మకమును నిలుపుదలచేయుటకూ, ప్రజాసామాన్యమునకూ ధాన్యమును అందచేయుటకునూ అవసరమగు వుత్తరువులు కూడ చేయబడినవి. ధాన్యం యితర జిల్లాలకు యెగుమతికాకుండా చూచి సేకరింపవలసిందని రెవిన్యూ అధికారుల హెచ్చరించుచూ కలెక్టరుగారు ఆర్డరు వేసినారు.

పగులగొట్టిన కట్టెల ధర టన్ను 1 కి 16-8-0 నిర్ణయించుచూ కడప కలెక్టర్ గారు వుత్తర్వు చేసినారు. రాజంపేట తాలూకాలో మాత్రం 15 రూ॥ లు నిర్ణయించినారు.

తిరుపతి: బియ్యం స్టాకు పూర్తిగా లేనందున 13 వ తేదీనుండి అమలు జరుగవలసియుండిన రేషనింగ్ వాయిదా వేయబడింది. స్థానిక వర్తకులతో పరిస్థితులనురించి రేషనింగ్ ఆఫీసరుగారు సంప్రదించిరి.

చిత్తూరు: కొంతకాలంగా ఇక్కడ పాలు దొరకడంలేదు. సహకార సంఘంవారి పాలడిపోలో అందరికీ తగ్గట్టుగా దొరకడంలేదు. ఈ విషయమై సంఘాధ్యక్షులకునూ, కో-ఆపరేటివ్ రిజిస్ట్రారుగారికినీ ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేసి పరిస్థితుల చక్కబెట్టుదామని చెప్పిరని తెలియుచున్నది.

తాడిపత్రి: ఆహారధాన్యముల రేషనింగ్ అమలు జరుపుటకు ఫారములన్నియు పూర్తి అయినవి. పురపాలక సంఘంవారు పూర్తి బాధ్యతను వహించినారు. స్థానిక కోఆపరేటివ్ స్టోర్సువారు గ్రామంలో 7 డిపోలను ఏర్పాటు చేసిరి.

కర్టెలకు ఇంకా ఇబ్బందిగానే వుంది. స్థానిక తహశీల్దారుగారు తాలూకా కచేరిలోనే రూ 1-కి 6 మణుసల చొప్పున ధర నిర్ణయించి కొద్దిగా అమ్మకం చేయించుచున్నారు. అందరికీ సరిపడ కర్టెలు దొరకడంలేదు.

హిందూపురం: ఈ నెల 20 వ తేదీనుంచి ఇక్కడ రేషనింగు అమలు పరచుటకు అధికారులనిశ్చయించుకొనినట్లు తెలియుచున్నది. ఇచట దాదాపు నూటికి 80 మంది రాగులపై ఆధారపడియున్నారు. రాగులు యెక్కడా దొరకడంలేదు. అధికారులు సైతం రాగులు దొరకుట దుర్లభమని తలంచుచున్నట్లు తెలియుచున్నది. రేషనింగ్‌కు అవసరమైన యేర్పాట్లన్నీ పూర్తి అయినవని స్థానికరేషనింగ్ ఆఫీసరు శ్రీ కె. గరుడాచారిగారు తెల్పినారు.

చాలామంది విక్రయదారులు ధరల కంట్రోలును అమలు జరుపుటవలన వంటచెరుకును విక్రయించుట మానుకొనినారు. అధిక ధరలకు అక్కడక్కడ లభించుచున్నా మధ్యతరగతివారికి బీదలకులభ్యమవడంలేదు.

మదనపల్లి: ఈ పట్నంలోనూ, పరిసరములలోనూ, వరిపంట అధికముగా నున్ననూ, ధాన్యం ధర విపరీతముగా పెరిగిపోయినది. పిండిపదార్థాలు దొరకడమేలేదు. కంది పప్పుకు కూడా ధర అధికంగా పెరిగింది.

తాడేపల్లిగూడెం: లోగడ గ్రామస్థులకు ఇచ్చిన కోటా ప్రాప్తికి నాల్గవవంతు తగ్గించి డిపోలవారు అమ్ముటచే, కొన్ని డిపోలకు అసలే కిర్సను లేనందుననూ, ప్రజలు చాలా యిబ్బందిపడుచున్నారు.

స్థానికగ్రయిను పర్చేసింగ్ ఆఫీసరుగారు గతవారం ఈ ప్రాంతంలో 2000 టన్నుల బియ్యమును కొని మలబారుప్రాంతములకు పంపిరని తెలియుచున్నది.

చీరాల: 12 వ తేదీ డిప్యూటీ తహశీల్దారు ఆఫీసులో చీరాల ఫిర్కా వంటచెరుకు ఉపసంఘంవారు సమావేశమై సరుకు కట్టెధరను నిర్ణయించుతూ తీర్మానించిరి. టన్ను 22-8-0 కు ప్రజలకు విక్రయించాలన్నారు. ఫిర్కా అంతకూ ఈ రేటే వర్తించుతుందన్నారు.

సీతారాంపురం: 3 మాసములనుండి పత్రికాముఖముగానయితరమార్గములను ప్రజలఆందోళనా ఫలితంగా యీ ప్రాంతం సుమారు 50 గ్రామములకు సెల1-కి సప్లయికాబడుచున్న 60డబ్బాల కిరసనాయిలు కోటాను 83డబ్బాలకు శ్రీ పాలకొండ తహశీలుదారువారు హెచ్చించిరి. ప్రజలకు సక్రమంగా పంచడం విషయంలోకూడ తగిన ఏర్పాటులు చేయుదురని కూడ తెలియుచున్నది.

శ్రీకాకుళం: ఈతాలూకా అడ్వయిజరీ కమిటీవారి నిర్ణయము ప్రకారము మొదటిరకం కొత్తధాన్యము గరిశె రు 160/- లు రెండవరకం గరిశె 1 కి రు 150/- బియ్యం మొదటిరకం బస్తా రు 16-4-0, రెండవరకం రు 15-12-0 చోళ్లు శేరు 0-1-9, సత్తికం తెల్లరకం బస్తా రు 7-8-0, ఎర్రవి రు 6-4-0 ఉలవలు శేరు 1 కి 0-2-9, కందిపప్పు 0-6-6, పెసరపప్పు 0-5-0, మినపపప్పు 0-7-0, సెనగపప్పు 0-8-0, ఉప్పు 0-1-6, మిరపకాయలు 0-1-9 పంచదార వీశె 1 కి రు 0-10-10 లు. 60 పుల్లల అగ్గిపెట్టె 0-0-9 కిర్సనాయిలు తెల్లది 0-3-3, యెర్రది0-3-0 నిలేపండు వీశె 0-4-6, గోధుమనూక వీశె 1 కి 0-13-6, చూ॥ గోధుమపిండి వీశె 1 కి 0-12-0, గోధుమలు శేరు 1 కి 0-6-0 సరుగుడు కర్రలు రూ 1 కి 8 మణుసులు అయివున్నవి. ఈ ధరలకు యిచ్చుచున్న ధరలకు చాలా తేడాగలదు.

కర్నూలు: ఫిబ్రవరి 20 వ తేదీనుంచి ఇచట బియ్యం జొన్నలు రేషనింగు అమలులోకి వస్తుంది. తూర్పుగోదావరినుంచి 2000 టన్నుల జొన్నలు వస్తూవుంటవి.

కర్నూలుపట్టణములో నాలుగు రోజులుగాఒకక్కట్టెపుల్లైనను దొరకనున్నది. పట్టణములో నున్న 40 డిపోలు వాకిళ్ళు వేసి ఊరక యున్నారు. యింతవరకు అధికారులు యేలాటిశ్రద్ధ తీసుకొనిరో యిదియే ప్రథమ నిదర్శనము. యీ విషయమై తీవ్రమైన ఆందోళన జరుగుచున్నను సరుకు మాత్రము ప్రజలకు దొరుకునట్లు చేయువారు లేరు. (మా విలేఖరులవద్దనుండి)

దేశాభివృద్ధికి జాతీయ ప్రభుత్వం కావాలి

బొంబాయి, ఫిబ్రవరి 15:

యుద్ధానంతరం భారతదేశంలోని ఆర్థికాభివృద్ధి ఏవిధంగా జరుగవలెనో నిర్ణయించుచు 15 సం॥ లకు విస్తరించిన ఒక పారిశ్రామిక ఆర్థిక ప్రణాళికను భారతదేశంలోని సుప్రసిద్ధ పారిశ్రామికులును వ్యాపార ప్రముఖులును కలిసి తయారుచేసిరి. ఈప్రణాళికను తయారుచేసినవారిలో జే. ఆర్. డి. తాతాగారొకరు. ఈ పంచదశ వార్షిక ప్రణాళికనుగూర్చి ప్రస్తావించుచు నేటి సాయంకాలం బొంబాయిలోని రోటరీ క్లబ్బులో తాతాగారిట్లుపన్యసించిరి:—

మన మిప్పుడు భారతదేశములో చేయవలసిన పని నిర్మాణమేగాని పునర్నిర్మాణము కాదు.

ఇతరదేశాలలో దేశసంపదను ప్రజలకందరకును సవ్యమైన న్యాయమైన రీతిగాలభింపజేయుటకై ఆర్థిక పునర్నిర్మాణముచేయ ప్రయత్నించుచున్నారు. కాని మన దేశంలో యిప్పుడు దేశసంపద అనేది మున్ముందుగా సమకూర్చవలసియున్నది. దేశసంపద అనేది ఉంటే, జనులకందరికీ, దేశైశ్వర్యములో సవ్యమైనవంతు లభించేటట్లుగా తర్వాత చేయవచ్చు.

ఈ ప్రణాళికలోని ప్రత్యేకాంశములు

ఈ పంచదశ వార్షిక ప్రణాళిక ప్రకటింపబడిన పిమ్మట దీనిమీద చాలామంది చాలా విధాలుగా విమర్శలుచేస్తూ ఆక్షేపించారు. ఈ ఆర్థిక విధానంవల్ల ధనికులే మరింత ధనికులవుతారనీ పేదవారు మరింత పేదవారవుతారనీ కొందరు అన్నారు. వ్యవసాయమును, పాటకపు జనుల గృహవసతులను, రహదారి సౌకర్యములను, ప్రజారోగ్య సౌకర్యములను, జనసామాన్య విద్యాసౌకర్యములను, వృద్ధిచేయు విషయమై యీ ప్రణాళికలో ఒక భాగం ప్రత్యేకింపబడినది. ఇదంతయును సామాన్య పేదజనాన్ని వృద్ధిలోనికి తీసికొనివచ్చునిమిత్తమై యుద్దేశింపబడినదే. దేశైశ్వర్యము వృద్ధిపొందిన పిమ్మట, యీ దేశసంపదను ప్రజాసామాన్యమునకు లభింపజేయుటకై పూనుకొనవలసిన కర్తవ్యము ప్రభుత్వము వారిదైయున్నది.

వ్యవసాయాభివృద్ధికే పనిచేయాలి

భారతదేశము వ్యవసాయాభివృద్ధికే ఎక్కువ శ్రద్ధవహించి తనశక్తి సామర్థ్యములను అందుకొరకై ఎక్కువగా వినియోగించవలెను. యంత్రాగార పరిశ్రమలను నిపుణతంగా అతివేగంగా విస్తరించకూడదు. ఈ ప్రణాళిక ప్రకారము ఆర్థికాభివృద్ధి 15 సంవత్సరములవరకు జరిగిన యెడల ఈ 15 సంవత్సరముల యనంతరము భారతదేశములోని వ్యవసాయ ఫలసాయము చాలా హెచ్చగలదు. కాని భారతదేశంలో యంత్రాగార పరిశ్రమలస్థితి చాలా శైశవావస్థలో కన్నుతెరువని పసిగుడ్డువలెనున్నది. అందువల్ల యీ పంచదశ వార్షిక ప్రణాళికలో చెప్పిన పద్ధతుల పారిశ్రామికాభివృద్ధియున్నయీ దేశాభివృద్ధికి ఇంకా చాలదనే భావించుచున్నాను.

ఈ ప్రణాళిక కొనసాగవలెనంటే జాతీయ ప్రభుత్వం కావాలి

అయితే, యీ ప్రణాళికనుబట్టి చాలా తీవ్రమైన మార్పులు పురోభివృద్ధులు జరుగవలసియున్నవి. అట్టి అభివృద్ధి తప్పకుండా దేశానికి కావలెననే పట్టుదల ప్రజలకున్నూ ప్రజాప్రతినిధులను నాయకులకున్నూ కలగాలి. అట్టి పట్టుదలతో పనిచేసే ప్రజాప్రతినిధులే ప్రభుత్వాధికారం వహించి ఆ పని కొనసాగించాలి. కనుక, జాతీయప్రభుత్వం దేశంలో ఏర్పడితేనే గాని, యీ ప్రణాళికలోని కార్యక్రమం కొనసాగనేరదు. ప్రజాప్రతినిధుల చేతులలో ప్రభుత్వాధికారం ఉంటేనే గాని, యిటువంటి తీవ్రమైన మార్పులను కల్పించేటప్పుడు ప్రజలకు ప్రభుత్వము చేసే పనులయందు నమ్మక ముండజాలదు.

శ్రీ సురేశవైద్యాగారి నిర్బంధ సైనికసేవ

శ్రీ పి. బి. సీల్‌గారి అభిప్రాయ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 15:—

ఇంగ్లాండులోని కాంగ్రెసువాదుల సంఘముయొక్క కార్యవర్గ అధ్యక్షులగు శ్రీ పి. బి. సీల్‌గారిట్లుచెప్పిరి.

అఖిలభారత కాంగ్రెసుమహాసభయొక్క మూలసిద్ధాంతమును కార్యవిధానమును శిరసావహించినటువంటి భారతీయులు బ్రిటిషు సైన్యంలోచేరుటకు నిరాకరించడం ధర్మమస్తు తమే యని ఇంగ్లాండులోనున్న కాంగ్రెసువాదుల కమిటీ తీర్మానించియున్నది. రాజకీయ కారణములతో సంబంధం లేకుండా అంతరాత్మలకు సంబంధించిన ఆత్మ విశ్వాసములతో సంబంధం లేకుండా తదితర కారణాలపల్ల ఎవరేనా సైన్యంలో చేరుటకు నిరాకరిస్తే అట్టివారి చర్యలను మేము ఆమోదించుచూ ఆ తీర్మానము చేసియుండలేదు. యుద్ధకార్యములకు సహాయం చేసేవారి విషయమైగాని వైద్యపరీక్షకు అంగీకరించిన వారి విషయమైగాని ఆ తీర్మానములో ప్రస్తావించడం లేదు.

శ్రీ టి. యస్. స్వామినాథన్ గారిపై కేసు

రాజమండ్రి, ఫిబ్రవరి 15:

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఎం. ఏ. ఐ. సి. యస్. గారిపై తేబడిన కేసు స్పెషల్ మేజస్ట్రేటు శ్రీ టి. యస్. రాజయ్యగారి ఎదుట నేడు విచారణకు వచ్చెను.

ఒకటవ ముద్దాయి శ్రీ స్వామినాథన్ గారిపై 120 బి. 409, 465, 477 ఏ. ఇండియన్ పీనలకోడు సెక్షనుల క్రింద చార్జిషీటు దాఖలు చేసినారు.

రెండవ ముద్దాయి కె. అచ్యుత రామయ్యపై పై సెక్షనులతోపాటు 467 ఐ. పి. సి. పోర్జరీక్రిందకూడ చార్జిషీటుదాఖలుచేసినారు.

సుమారు 27 మాసములలో దాదాపు 2600 రూపాయలు శ్రీ స్వామినాథన్ గారు అపహరించెననిచార్జిషీటులో నుదువబడినది.

ఈ కేసులో ప్రాసిక్యూషను పక్షమున 146 సాక్షులు విచారింపబడుదురు.

పబ్లికు ప్రాసిక్యూటరుగారి కోరికమైని, ప్రాసీజరు విషయమై కొంతచర్చజరిగిన పిమ్మట, మేజస్ట్రేటుగారు కేసును 18 వ తేదీకి వాయిదా వేసిరి.

ప్రాసిక్యూషన్ పక్షమున అసిస్టెంటు పబ్లికు ప్రాసిక్యూటరు శ్రీ పి. బి. జి. భాస్కరమూర్తిగారి సహాయముతో పబ్లికు ప్రాసిక్యూటరుశ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారు పనిచేయుచున్నారు.

లోకమాన్యుని విధానం అనుకరించండి

సంస్థానప్రజలకు సి. ఆర్. హితవు

కొల్హాపూరు, ఫిబ్రవరి 15:—

"లోకమాన్యుని విధానము విశేషమైనది. అధికారులాసగే సంస్కరణములను గైకొనియింకా ఎక్కువకావాలని కోరుట మంచి పద్ధతి" అని శ్రీ సి. రాజగోపాలాచారిగారు యీవాళ ఖాన్‌బాగ్‌లో ఒక బహిరంగసభయందు సంస్థాన ప్రజలకు హితబోధించిరి. బ్రిటిషు ఇండియా రాజకీయాలను మాధ్యవిశ్వాసంతో అనుకరించవద్దనియు హింసా నిరాకరణోద్యమాన్ని సంస్థానాలలో ప్రవేశపెట్టడం భావ్యం కాదనియు శ్రీ రాజగోపాలాచారిగారు సంస్థానప్రజలను కోరిరి. సంస్థానములలోకంటె బ్రిటిషు ఇండియాలోని ప్రజలు ఎక్కువ సౌఖ్యంతోనున్నారని సంస్థానప్రజలు అనుకోరాదనియు, అయితే సంస్థానములలో పరిపాలనకంటె ప్రభుత్వపరిపాలనము కొంతవరకు ప్రజాస్వామ్యసిద్ధాంతములపై నడుపబడుచుండుట నిజమే యనియు శ్రీ రాజగోపాలాచారిగారు పల్కిరి.

డిటెన్యూల విడుదల

ఫిబ్రవరి 1 తేది నుండి 11 తేదీవరకు 20 మంది డిటెన్యూలను మదరాసు ప్రభుత్వంవారు ఎట్టిషరతులు లేక విడుదలచేసిరి.

ధాన్యందోపిడి ముఠాకు మిలిటరీకి సంఘర్షణ

హైద్రాబాద్ దక్కన్, ఫిబ్రవరి 15:

కష్టమ్సు పోలీసుకు సహాయంచేసే నిమిత్తం, హైద్రాబాద్-బ్రిటిష్ బండియా సరిహద్దులలో వుంచిన మిలిటరీకి, సాయుధులైన ధాన్యంకోపిడి ముఠాకూ సంఘర్షణ జరిగినట్లు వార్త వచ్చింది.

60 మంది కత్తులు, కఠార్లు, తుపాకులు తీసుకొని 120 బస్తాలు తోలుకుపోతూవున్న 22 బండ్లకు కాపలాగా వెళ్లితూవున్నారు. వీరిని మిలిటరీవారు ఆటంకపరచినారు. జరిగిన సంఘర్షణలో ఇద్దరు అరబ్బులను అరెస్టుచేసినారు. మిగిలినవారు పారిపోయారు.

కస్సీనో మఠంమీద బాంబుల వర్షం

న్యూయార్కు, ఫిబ్రవరి 15:—

కస్సీనో కొండపై బాంబులు పడినవి. పెద్దపెద్ద చిచ్చుబాంబులను మిత్రరాజ్యసైమానికులు నేడుదయం మఠంమీద విసిరేటప్పటికి, భూమి అమాంతం కంపించిపోయింది. ఇంతకూ మఠం ఖాళీఅయినదీ లేనిదీ తెలియలేదు. మఠంపైన పొగలు అమితంగా లేచినవి.

మఠంమీద వరసవరసగా దాడులు జరిగినవి. బాంబులు వర్షించినవి. మఠంగోడలు కప్పలుగా కూలిపడిపోవడంతను చూచినట్లు, దాని దాపున ఒక సైనికస్థావరంలో వుండివచ్చిన బ్రిటిషుసైనికుడు చెబుతున్నాడు. ప్రస్తుతంకస్సీనో పట్టణంలో మూడవభాగం అమెరికను సేనల వశమైవున్నది.

కాప్రాసెట్టోలోని 'ఫాక్టరీ' ప్రాంతం జర్మనుల చేతిలోనే వున్నది. దానిమీద మిత్రబలములు ఒత్తిడి సాగిస్తున్నవి.

అష్టమ సైన్యరంగములో ఒత్తిడి

అష్టమ సైన్య రంగంలో శత్రుబలములపై మిత్రబలములు ఒత్తిడి సాగిస్తూ వున్నవి. ప్రైసిడెంట్ రూజ్‌వెల్టు సమర్థన

కస్సీనోకొండపైని క్రైస్తవమఠంమీద బాంబులు వేయడం సమర్థనీయమని పత్రికాప్రతినిధుల సభలో ప్రెసిడెంట్ రూజ్‌వెల్టు నేడు ప్రకటించెను. మఠమును మిలిటరీ వ్యవహారంకోసం జర్మనులు వినియోగపఱచుకుంటూవుండిరి గనక దానిపై దాడి జరపడం తప్పుగాదని ఆయన అభిప్రాయపడెను.

కట్టెల సరఫరా విధానం

కార్పొరేషనులో చర్చ

మదరాసు, ఫిబ్రవరి 16:—

మదరాసు కార్పొరేషను సాధారణ సభయందు కట్టెలసప్లయిగురించి మేయరు ఏమిశ్రద్ధ పుచ్చుకొనిరని చక్రయ్యచెట్టిగారు ప్రశ్నింపగ, ప్రభుత్

స్వస్తిక్ ఆయిల్ మిల్స్, లి: (Reduced) బాంబే, బొంబాయి 15. సేల్సుడిపో: 21 కోరస్ట్రీట్, ఎ.టి. మద్రాసు.

వ్యాపారస్థులకు మంచి తరుణము

రసాయనములు	ఎసెన్షియల్ ఆయిల్సు	ఔషధాలు
రంగులు	ఎరువులు	వగైరా,
సుగంధ ద్రవ్యములు	గంధకము	వగైరా.

కొనదలచినట్టిగాని, అమ్మదలచినట్టిగాని స్టాకిస్టులు, డీలర్లు మాతో సంప్రదించ గోరెదము.

R. S. KOTHARY & CO., 7, Karbala Mohammad St., Calcutta.

మీ కుమారునికి 50% ఉత్తమ విద్య

ఆతను యింకా చిన్న పిల్లవాడు. మీరు అతని వయసుమై గొప్ప కలలు కంటారు. అయితే, అతనికి ఖర్చుపెట్టి చదువు చెప్పించ ధానికి ఎప్పుడు డబ్బు కావలసినప్పటికీ అతనికు మీరు ఏమీ చెయ్యలేకపోతారు ఇతర తల్లి దండ్రులవలె మీరుకూడా, మీ కుమారుడు చదువుగా, అజయం లేకుండా పెరిగి పెద్దవాడై మీకు ఖ్యాతి లేకుండానికిగాను క్రమంగా ధనం నిల్వచెయ్యడం మొదలు పెట్టారా?

మీ కుమారుని చదువుకోసం ఎంత నిల్వచేసినా సమయం వచ్చే టప్పటికి "నేను అతనికి ఇంకా ఎక్కువ ఇచ్చివుండవలసినది" అని మీలో మీరు అనుకొంటారు. మీరు నిల్వచేసిన ధనాన్ని నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లుమీద - అది ఒక్కొక్కటి నేడు రూ. 10 లు ఖరీదు, అయితే 12 వర్ష కాలంలో దాని విలువ పూచీగా రూ. 15 లు అవుతుంది - పెట్టుబడి పెట్టి అతనికి లేకపోయేటట్టుగా ఇంకా ఎక్కువ "ఇవ్వకలిగేటట్లు ఎందుకు చేసుకోకూడదు? ఈ చక్కని విధానంయొక్క ఫలితం మీ కుమారునికి నూటికి యాభైవంతులు ఉన్నతవిద్య.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను - అవసరమయితే - మొదటి మూడేళ్ల తర్వాత ఎప్పుడయినా రొక్కంగా మార్చుకోవచ్చు. ఈ సర్టిఫికెట్లపైన ఇన్‌కంటాక్సు లేదు. ప్రతి పెట్టుబడిదారునూ రూ. 5,000/- లకు మించకుండా ఈ సర్టిఫికెట్లను కొనవచ్చును.

లాభానికి భద్రతకు
మీరు నిల్వచేసిన ధనమంతా
నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లమీద
పెట్టుబడి పెట్టండి
నేడే ప్రారంభించండి!

రిజిస్ట్రేషన్ - తెలివిగల ముందుజాగ్రత

అస్సాం, బెంగాల్, బీహార్, ఒరిస్సా, మద్రాసు రాష్ట్రాలలో నివసించేవారి సౌకర్యంకోసం, లక్నోలో యు. పి. పోస్టు మాస్టర్ జెనరల్ ఆధికారం క్రింద మన సెంట్రల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నెలకొల్పబడ్డది. దీనిలో, డిపాజిట్ సేవింగ్స్ సర్టిఫికెట్లు, పోస్టాఫీసు క్యాష్ సర్టిఫికెట్లు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కలవారు తమ సర్టిఫికెట్లను ఉచితంగా రిజిస్టరు చేయించుకోవచ్చు. ఇయబడ్డ, ఒకవేళ సర్టిఫికెట్లు పోయినా, నాశనం చేయబడినా, లేదు పాడుకు సులభంగా నియోగించుకోవచ్చు. పూర్తి వివరాలు మీ దగ్గిర పోస్టాఫీసులో తెలుసుకోండి.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను సేవింగ్స్ బ్యాంక్ వున్న ఏ పోస్టాఫీసులోనైనా కొనవచ్చు.

CPU 430

రాష్ట్రవార్తలు

మా విలేఖరుల వద్దనుండి

తుని

ఈ పట్నమున చిల్లర నాణెములకు ఇంకనూ ఇబ్బందిగానే యున్నది. రూపాయికి ఒక అణా చట్టం ఇవ్వవలసి వస్తున్నది.

కాకినాడ

ప్రభుత్వపు తైరువుల ననుసరించి పనివారి కంటికి కరువుభత్యముల నిచ్చుటకు కాకినాడ పురపాలక సంఘం తీర్మానించింది.

హిందూపురం

శ్రీ లక్ష్మీ వెంకటరమణస్వామి వారి రథోత్సవం 5 వ తేదీ నుంచి 13 వ వరకు బహుజయప్రదంగా జరిగింది. ప్రతిరోజు పేదలకు అన్నదానము చేయబడెను.

చీరాల

శ్రీయుత నున్నా పున్నయ్యగారి అధ్యక్షతను పందిళ్లపల్లిలో 12 వ తేదీని వ్యాయామసంఘ ప్రారంభోత్సవం గర్రె వీరరాఘవులుగారు జరిపిరి.

ఉరవకొండ

స్థానిక ఉన్నతపాఠశాలకు అదనపు భవన శంకుస్థాపనోత్సవమును 11 వ తేదీన అనంతపురంజిల్లా కలెక్టరు టి.యస్. రామచంద్రన్‌గారు జరిపిరి.

చీరాలు

గుంటూరుజిల్లా రిజిస్ట్రారు శ్రీ వి.యం. ఏకాంబరరావుగారు ఇచటి సబ్ రిజిస్ట్రారు ఆఫీసు తనిఖీకి వచ్చినప్పుడు మిత్రమండలి విజయములను గురించి వివరంగా వుపన్యసించిరి.

ధర్మవరం

ఇచటికి 16 మైళ్లదూరంలోవున్న సానవారిపల్లెలో 4 దినములనుండి హరిజనవాడలో వాంతి, భేదులవల్ల షుమారు 30 మంది మరణించిరనీ, ఇంకా 10 మంది కీ వ్యాధి వ్యాపించెనని తెలియుచున్నది.

భీమవరం

పశ్చిమగోదావరిజిల్లా యువజన సంఘ కార్యవర్గ సమావేశం గారపాటి యుగంధరుగారి అధ్యక్షతను 11 వ తేదీని జరిగింది. సరోజినీదేవిపై ఇండియా ప్రభుత్వపు టుత్తరువును నిరసించుచు తీర్మానింపబడినది.

ఏలూరు

గత నవంబరు 1 వ తేదీన నిషేధపు టుత్తరువుల నుల్లంఘించి బొందులూరులో గాంధీపటముతో ఊరేగింపు జరిపినారనే నేరంక్రింద వి. సుబ్బారావు, వెంపర్తి కోనేటిరావు, దేవినేని మాధవరావు, గారపాటి యుగంధర్, కంభంపాటి సత్యనారాయణగార్లకు ఏలూరు సబ్‌మేజస్ట్రేటుగారు ఆరుమాసముల కఠినశిక్షను విధించినారు.

గుడివాడ

స్థానికబోర్డు హైస్కూలు రజతోత్సవం 12,13 తేదీలలో జయప్రదంగా జరిగింది. ఆంధ్రవిశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాలు డా॥ భగవతంగారు రజతోత్సవ స్నాతకోపన్యాసము నిచ్చిరి. రజతోత్సవసంఘం అధ్యక్షులు అడుసుమిల్లి సుబ్రహ్మణ్యంగారు స్కూలుచరిత్రను గురించి ఉపన్యసించిరి.

నెల్లూరు

స్థానిక టవున్‌హాలులో 12 వ తేదీన శ్రీయుత భైరవరసు హనుమంతరావుగారి అధ్యక్షతను ప్రోగ్రెసివు యూనియనువారు బహిరంగసభను ఏర్పాటుచేసిరి- కాకర్ల వెంకటప్పయ్యగారు సింహపురిని గురించి తాము వ్రాసిన గ్రంథంనుంచి కొన్ని భాగాలు చదివినారు.

మదనపల్లి

ఇంటేటి సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను స్థానికి పత్రికారచయితల సంఘం వార్షిక సమావేశం 9 వ తేదీని జరిగింది. పత్రికారచయితల ఇబ్బందుల గురించీ వారి పురోభివృద్ధికై జరగాల్సిన మార్పులను గురించీ తీర్మానములు చేయబడినవి. నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

గుంటూరు

13 వ తేదీన హిందూకళాశాల భవనంలో బొంబాయినుంచి వచ్చిన ప్రొఫెసర్ కాంగాగారు "నీళ్ళ, నీ ఆహారపదార్థము" అను విషయమును గురించి ఉపన్యసించిరి. డాక్టర్ రామారావు పీరయ్యగారు సభ్యక్షత వహించిరి.

అన్నదానసత్రం వసతిగృహ వార్షికోత్సవం 13 వ తేదీని వద్ద సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను జరిగింది.

మద్రాసు ప్రభుత్వంవారు జిల్లాబోర్డు పరిపాలనా నివేదికను పరిశీలించి స్పెషల్ ఆఫీసరు రావుబహదూర్ రంగస్వామిమొదలియారుగారి పరిపాలన సంతృప్తికరంగా వుందని వ్రాసినారు.

సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర జైనసంఘం సాధారణ సభ్యుల సమావేశం ఈనెల 26 వ తేదీ బెజవాడ సంఘ కార్యాలయంలో జరుగునని ప్రధానకార్యదర్శి వ్రాస్తున్నారు.

అష్టమ అఖిలభారత జైనమహాసభా ఆంధ్ర ప్రతినిధులంతా 26 వ తేదీ రాష్ట్ర జైనసంఘ కార్యాలయంలో జరుగనుందని కార్యదర్శి వ్రాయుచున్నారు.

రామచంద్రపురం తాలూకా ఫీల్డు లేబరర్సు సహకారసంఘముల ప్రథమ మహాసభ 20 వ తేదీ ఉదయం 10 గంటలకు మండపేటలో జరుగునుందని కార్యవర్గసభ్యులు తెల్పుతూ వున్నారు.

శ్రీ సనాతన ధార్మిక యువజన సంఘ చతుర్థ మహాసభ ఫిబ్రవరి 22, 23 తేదీలందు అమరావతియందు జరుగును అని కార్యదర్శి వ్రాయుచున్నాడు.

కవిరాజ ప్రతివాదిభయంకర కృష్ణమాచార్యులుగారి షష్టిపూర్తి మహోత్సవం జరుపుటనుగురించి కార్యవిధానమును నిర్ణయించుటకు 25 వ తేదీ మధ్యాహ్నం రాజమహేంద్రవరంలో శ్రీ రాజవైద్య పొన్నావ భాస్కరం అండ్ బ్రదర్సువారి ఆయుర్వేద భవనంలో సమావేశం జరుగుతుంది.

ఆంధ్ర నాటక కళాపరిషత్తు 12 వ సమావేశం 26, 27, 28 తేదీలందు బందరులో వుయ్యూరు కుమారరాజాగారి అధ్యక్షతను జరుగుతుంది. చల్లపల్లి రాజాగారు ప్రారంభోత్సవం జరుపుతారు.

శ్రీ వైఖానసదివ్య సిద్ధాంత వివర్ధనీ మహాసభ సమావేశం బుచ్చిరెడ్డిపాలెంలో 21 వ తేదీన శ్రీమాన్ రొంపిచర్ల భట్టర్ పార్థసారథి అయ్యంగార్ అధ్యక్షతను జరుగుతుంది. భీమగ్వరడి. రంగాచార్యులుగారు ప్రారంభోత్సవం జరుపుదురు.

19, 20 తేదీలందు ఇక్కడనే పండిత వేదాంతం జగన్నాథాచార్యులవారు భగవద్గీతా వైభవము, వేదాంతములనుగురించి ఉపన్యసింతురు.

బళ్లారి

కోటమల్లేశ్వరస్వామి రథోత్సవం 9 వ తేదీన జరుగుచుండగా యస్. కృష్ణమూర్తి ఆచారి అనునతడు ఖద్దరు ధరించి, గాంధీ టోపీ పెట్టుకొని కాంగ్రెస్ జెండా పట్టుకొని; నినాదాల నరచుచూ వచ్చారు. సబ్ ఇన్‌స్పెక్టర్ రంగారావు నాయుడుగారు వెంటనే అయన్ను అరెస్టు చేసినారు.

తెనాలి

గుంటూరుజిల్లా మహిళాసభ కంఠర్ల పాలెంలో 9, 10 తేదీలందు మానికొండ సూర్యావతిగారి అధ్యక్షతను జరిగింది. డా॥ అచ్చమాంబగారు సభను ప్రారంభించారు. చంద్రి సావిత్రిగారు జెండా ఎగరేసినారు ఆహారసమస్య, అధికోత్పత్తి, స్త్రీలహక్కులు, సంఘనిర్మాణం, ఆరోగ్యసూత్రాలు, శిశుపోషణ మొదలైన విషయాలను చర్చించి తీర్మానాలు చేసినారు.

సీతారాంపురం

ఈ గ్రామం వాస్తవ్యులు శ్రీ కూర్మాపు సత్యనారాయణగారి పయిన రాజాం పోలీసువారు రౌడీకేసుగా చిల్లరయుండిపడ్డారు. 1-కి 0-2-0 మారకమునకు చిల్లరపర్చినాడనే నేరంక్రింద ఇండియా రక్షణచట్టం క్రింద దాఖలుచేసిన కేసు నేరం రుజువు కాలేదని పార్వతీపురం సబ్‌డివిజనల్ మేజస్ట్రేటువారు కొట్టివేసిరి.

అనంతపురం

రాయలసీమ కళాశాల విద్యార్థి వసతిగృహ 14 వ వార్షికోత్సవం 13 వ తేదీ యస్. కె. నెట్టూరయగారి అధ్యక్షతను జరిగింది. "యుద్ధానంతరముజరుగవలసిన ప్రధానమార్పుల గమనించి తాము అధికారమునకు వచ్చినప్పుడుగాని, ప్రజానాయకత్వం వహించినప్పుడుగాని, పరిశ్రమల జాతీయమొనర్చి వ్యవసాయం గ్రామ సమష్టిగా జరుగునట్లు, చూచినచో దేశమునకు ముక్తికలదు." అని అధ్యక్షులు ప్రబోధించిరి.

తాడేపల్లిగూడెం

ఫిబ్రవరి 12: యీ ప్రాంతములయందు పసువులధర మిక్కుటముగా పెరిగిపోవుటకు మాంసముసప్లయికొరకు వాటిని కోయుటయే కారణమని రైతులు గగ్గోలుపడుచున్నారు. పేదరైతులు తమ వ్యవసాయము పనులకొరకు పసువులను కొనజాలకున్నారు.

తాడేపల్లిగూడెం టౌన్‌హైస్కూల్ సీనియరు డిప్యూటీ యిన్‌స్పెక్టరుగా పనిచేయుచున్న శ్రీ పెమ్మరాజు రామచంద్రరావు పంతులుగారికి యేలూరు బదిలీకాబడినందున వారి ఫేర్వెల్ ఉదయగిరి నుండి పాలకొల్లు లక్ష్మీపతిరాజుపంతులుగారు వచ్చి నేడు వారిపనిలో జాయిన్ అయినారు.

వివాహము

చిలకలూరిపేట గ్రామవాస్తవ్యులైన డా॥ రాయప్రోలు విశ్వనాథంగారి ద్వితీయ పుత్రిక చి॥ బా॥ సంకట బుచ్చితల్లి నిన్న గుంటూరు వాస్తవ్యులు ప్రసిద్ధ వక్తకులవగు శ్రీ గణపవరపు రామశాస్త్రిగారి జ్యేష్ఠ సుమారుడు చి॥ జి. వి. ఎస్. సదాశివరావునకిచ్చి 6 వ తేదీ రాత్రి పాణిగ్రహణము జరుపబడెను.

WANTED

WANTED A SECRETARY B.A., or B. com. or B. Sc., who has undergone training in Government Institute of Commerce, Madras or in any of the Co-operative Institutes in the Presidency or who has passed Book Keeping, Banking, Co-operation and Auditing in the Government Technical examinations or in Central Co-operative Institutes, Madras, or the Madras Provincial Co-operative Union. Salary Rs. 60-5-100. Andhras with previous experience preferred. Applications to reach the undersigned on or before 25—2—44. Cash Security Rs. 1000/-

President,
THE GANDHI CO-OPERATIVE URBAN BANK Ltd., BEZWADA.

LOVE LETTERS
4 Parts ..... 28 Letters.
A DARING BOOK WHICH CONtains private letters of love and romance. A best book for private study. Price Rs. 3/- special concessional price Rs. 2/- FREE. with every order a photo set of most beautiful and young girls is sent absolutely free. 14(2-69)
KARTAR SINGH. ATISH
2, Lal Chauk., LAHORE.

కాఫీ
ముడిగింజలు, వేచినవి, పొడిచేసినది
మా దే శ్రేష్ఠమయినది.
ప్లాంటర్సు కాఫీ ప్రావిజాండ,
గుంటూరు.
బ్రాంచీలు ఆంధ్రదేశమంతటా కలవు.

శతపుట కృష్ణాభ్రక భస్మం
మధుమేహము, అతిమూత్రము, మూత్రపు చురుకు, మంట, శుక్లనష్టము, పొడిదగ్గు, మొదలగు సమస్త మేహవ్యాధులకు శ్రేష్ఠమైనది. గర్భిణులు గూడ వాడవచ్చును. అనుపానము, పథ్యము మందుతో పంపబడును. 20 దినములకు 1 తులం రూ 4.
చరకాశ్రమము,
92, అగ్రహారం: గుంటూరు.

— ప్రదర్శన నోట నానుచున్న చిత్రము —
10—2—44 గురువారంనుండి సాగర్ 2—వ వారము
'భారత్ మిలాప్' రయారుచేసిన ప్రకాశ్ వారి
రాంరాజ్య
(లవ-కుశ)
శోభనసమర్త, ప్రేంఅదిబ్, బద్రిప్రసాద్, యశ్వంత్, మధుసూదన్ నటించినది.

స్వాన్ స్నో
తేజస్సునకు మొటిమల
నిర్మూలమునకు వాడండి.



అంతట ఏజెంట్లు కావలెను.
Apply to: Post Box No. 213
P. N. G. Chemical Works,
4, Bunder St, MADRAS.

ఆమె పెరగటానికి ఇది తోడ్పడుతుంది

పిల్లలు బాగా పెరగటానికి, శరీరపుష్టిగా ఏర్పడటానికి విటోలిన్ సాటిలేనిది. దీనిలో ఏ, డి విటమిన్లు; కాల్షియం; రాగి, మాంగనీసులు, కాల్షియము; భాస్వరము; సోడియం; పొటాషియం; మాల్టుదాగాలు, తేనెవున్నవి. ఇవన్నీ రకరకపు పిల్లలు ధృఢంగా, ఆరోగ్యంగా, హుషారుగా ఉండడానికి అవసరమయిన ఆహారపదార్థములు. వాటి ఇంపైన అయినదాన్ని గ్రేమిస్టారు కూడా.

విటోఫెరిన్
పెల్లింగ్ ఏజెంట్లు. బెస్ట్ అండ్ కో. లిమిటెడ్.
VBK 4-76

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.
ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు నెం. 61228 రు — రిజిస్టర్డు నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-8-0 చేసరిసైజు కమలం 1-కి రు. 1-4-0
కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు చేసరిసైజు
కమలం 1-కిరు. 1-4 కమలం 1-కి రు. 1
కార్లుపెట్టిన నగలు ఆర్డర్లు బట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.
ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్హులు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

డాక్టర్ జే. సి. ఘోష్ ఎం.ఏ., ఎఫ్.సి.ఎస్. (లండన్), ఎం.సి.ఎస్., (అమెరికా)
ఆయుర్వేదశాస్త్రి, లోగడ భగల్పూరు కాలేజిలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

ప్రకటన

గుంటూరుజిల్లా, చేపల్లెలోని మెసర్సు శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు వారిని,
స్వదేశ సంస్థానములలో సహా మద్రాసురాష్ట్రమున కంతటికి, 15-1-1944 నుండి మా సోలో యేజంట్లుగా నియమించితిమని తెలియజేయుటకు సంతసించుచున్నాము. మా అభిమానులు, యేజంట్లు కాకాదారులు యీమధ్యనుంది సదరు సోలో యేజంట్లకు అన్నివిధముల తోడ్పడగలందులకు కోరుచున్నాము.
ప్రస్తుత పరిస్థితులవలన, దినవు తెలిసిన ఔషధముల పేరులు యిందులో తెలిపినవిధముగా హెచ్చింపవలసి వచ్చిన పనికూడ విన్నవించుకొనుచున్నాము.

మృతసంజీవక	మృతసంజీవక
11 బొ॥ రు. 3 0 0	22 బొ॥ రు. 5 8 0
శారిబాది సరస	చ్యవనప్రాశ
8 బొ॥ రు. 1 8 0	,, 1 శేరు రు. 6 0 0
,, 16 బొ॥ రు. 2 13 0	,, ½ శేరు రు 3 0 0
,, 24 బొ॥ రు. 4 2 0	,, ¼ శేరు రు 1 8 0

ఇతర ఆసవములు, అరిష్టములకు 8 బొ॥లు రు 1-2-0, 16 బొ॥లు రు 2 0-0, 24 బొ॥లు రు 2-14 లు వంతున వెలలు నిర్ణయింపబడినవి. 6, 12 సం॥లకు కష్టారిష్ట, పశుమూలారిష్టకస్తూరి, మహాగ్రాయారిష్టలకుమాత్రం ఖరీదులు వర్తించవు.

నూతనపేషేంటులియు-ఉక్కు

శ్రీ మాల్టు సిగరెట్లు
ఉబ్బసమునకు
దివ్యమైన చికిత్స

ఉచితము

మా మినర్వాగోల్డు గురించి అందరికి తెలియ కేయుటకుగాను 6 తులి న్యూగోల్డు, ఒక జత చెవిపోగులు, ఒకజత గాజులు, 2 ఉంగరము మొదలయిన పెట్టుగల కాంపిల్సు, యీ తగ్గింపుసౌకర్యం తీసివేయకముందే తీసి కొనువారికి వొకఫారకు యివ్వదలచినాము. ఇది బంగారు గీటురాతిమీద అసలుబంగారంవలె నుండి, దానితో కలుపుటకు వీలుగా నుండును సచిత్రమైన క్యాటలాగు, పూర్తి వివరములు ఉచితము. 3 (2-56)

NEW GOLD SUPPLY CO.,
P. B. 89, Amritsar.

ఉద్రేకము వెంబడే నిస్సత్తువ



మానవచైతన్యాన్ని అదునికజీవితం అన్నివిధాలా ఉద్వేగపరచటంవల్ల మానవుడు తన శక్తిని దుర్వ్యయపరిచి చివరకు తన "వరాలమీద జీవించటం" మొదలు పెడతాడు. అటుపైన కలిగే విపత్తు డాక్టర్లకందరికీ సుపరిచితమైనదే: ఆకలి. శక్తి క్షీణించటము. ఇంద్రియవాంఛలు సన్నగిలటము. ఒక్కొక్కప్పుడు మానవుడు పూర్తిగా కూలిపోవటమూనూ.

త్వరలో మేలుకోండి!

మీరు మితంపాటించక తుసలుతున్నట్లయితే మీ ఆరోగ్యం సంపూర్ణంగా శిథిలమయేదాకా ఉపేక్షించక నేడే అలంబిక్ వారి నెర్వితోన్ పుచ్చుకొనటం ప్రారంభించండి. ఈ అద్భుతమైన టానిక్కు మీ నరాలకు కొత్తజీవం చేకూర్చి మీకు మాతన శక్తినిస్తుంది. అధికమైన లాభంపొంద గలందులకు నెర్వితోను పుచ్చుకునే కాలంలో మీరు మీ వ్యాపకాలను చాలవరకు తగ్గించటం మంచిది.

Alembic
నెర్వితోన్
నిస్సత్తువను హరించి బలంచేకూర్చును

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ, లిమిటెడ్, బరోడా.



మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 16:—

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) ప్రాంతరకం మెషిన్‌పప్పు రు. దిటో ఆఫీసుధరం 71-0-0 టు 72-8-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది) 1 కి రెక్టు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతో సహా 173-0-0 కొబ్బరికాయనూనె 38 పౌనుగలదాని 1 కి 19-6-9: కొబ్బరికాయలు (సీలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం పొరదానేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ దిలెవరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 వ రకం 205-0-0.

చక్కెర: కాస్పూరు 48-3-3. 49-8-3.

బంగారు, వెండి: నవరసు 1-కి (దోసు దర) రు. 49-3-0; నవరసు 1 కి (చిల్లరధర) 49-4-0; పెట్లా బంగారు తులం 71-6-0; గోల్డు మూసా తు॥ 1 కి 70-12-0; సీసపువెండి తులము 100 కి (కిలో) 126-12-0; తులంవెండి 1 కి 1-4-6.

స్వదేశీ నిల్లుమూలు: జపాను పట్టువలె కనబడు నూలు (5 పౌనుల కట్ట) 64/2 విస్పాన్ చలవరకం రు. స్టాకులేదు మధుర మిల్లు నూలు 20" నెం. (10 పౌనుల కట్ట) బూడిదెరంగు 16-8-0: 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు 12-6-0: 60 నెం. (5 పౌనులు) బూడిదెరంగు 21 12-0 80 నెం. (5 పౌనులు) 33-4-0.

(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు 20 కంబోడియా (10 పౌ॥ కట్ట) 16-6-0: 20½ కంబోడియా (10 పౌ॥ కట్ట) 15-15-0: 40 నెం కామధేను (10పౌ॥) 24-9-6: 40 నెం కాటన్ (10 పౌను) II స్టాకులేదు: 60 నెం పయనీరు (5 పౌను) స్టాకులేదు 60 నెం యస్. కొత్తారి (11వ రకం) స్టాకులేదు 80 నెం పయనీరు (5 పౌనులు) స్టాకులేదు 80 నెం 33-5-0: 100 నెం పయనీరు 40-8-0: దిటో యితర రకాలు స్టాకులేదు 28 నెం (10 పౌ) స్టాకులేదు: 30 నెం (10 పౌ) 19-12-0 32 నెం (10పౌ) 20-12-0.

బొంబాయి ధరలు

బొంబాయి, ఫిబ్రవరి 16:—

జరిలా ప్రతి	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
మార్చివాయిదా	471-8	
మే	466-8	
జూలై	470-0	
వెండి హాజరు	127-6	127-4
,, సెటిల్మెంటుబటువాడా	125-6	124-8
బంగారు హాజరు	71-2	71-1
,, సెటిల్మెంటుబటువాడా	71-8	71-2
నవరసు	49-2	49-3

న్యూయార్కు ప్రతి మార్కెటు

న్యూయార్కు, ఫిబ్రవరి 15:—

న్యూయార్కు ప్రతి: మార్చి 20-56/20-56: మే 20-18, 20-19: జూలై 19-75/19-75: అక్టోబరు 19-34/19-34: డిసెంబరు 19-17 19-17: జనవరి 19-07/19-07 మిడ్లింగ్ హాజరు 21-32 మార్చి (గరిష్టధర) 20-62 (కనిష్టధర) 20-55

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	20-62
నిన్న ,,	20-55
నేటి ముగింపు వెల	20-56
నిన్న ,,	20-65

రైతుసంఘ సభలు

అనంతపురం తాలూకా రైతుసంఘ సాధారణ సభ్యుల సమావేశం జిల్లా రైతుసంఘం ఆఫీసు అనంతపురంలో 8 వ తేదీ జరిగింది. నూతన సంవత్సరమునకు కార్యవర్గమును ఎన్నుకున్నారు. కరవుపరిస్థితుల గురించి తీర్మానాలు చేయబడినాయి.

కర్నూలుజిల్లా రైతుమహాసభ 10 వ తేదీ సి. పుల్లారెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగింది. కె. రాజగోపాలరావుగారు గత సంవత్సరపు నివేదికను చదివినారు. స్థానిక రైతుల అవసరాలు ఇబ్బందుల గురించి తీర్మానాలు చేసినారు. నూతన కార్యవర్గం ఎన్నుకోబడినది. పుల్లారెడ్డిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

గుంటూరుజిల్లా రైతుసంఘం సాధారణ సభ్యుల సమావేశం 10, 11 వ తేదీలలో కొల్లా వెంకయ్యగారి అధ్యక్షతను తెనాలిలో జరిగింది. ప్రధాన కార్యదర్శి కనగాల సుబ్బరావుగారు గత సంవత్సరం నివేదికను సమర్పించినారు.

నాయకుల విడుదల, అధికాహారోత్పత్తి కార్యక్రమం, ప్రాజెక్టుల నిర్మాణం, నీటి తీరువలు మొదలైన వాటిమీద తీర్మానాలు జరిగాయి.

కృష్ణాజిల్లా రైతుసంఘం సాధారణ సభ్యుల సమావేశం 10 వ తేదీన బెజవాడలో అనుమర్ల పూడి సీతారామారావుగారి అధ్యక్షతను జరిగింది. రాష్ట్ర రైతుసంఘ సభ్యులనూ, కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

నెల్లూరుజిల్లా రైతుసంఘం సాధారణ సభ్యుల సమావేశం 10, 11 వ తేదీలలో నెల్లూరు టవునుహాలునందు జరిగింది. నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగిన తరువాత, రైతుల నెదుర్కొను సమస్యల గురించి అనేక తీర్మానములు గావింపబడినవి. 12 వ తేదీ నూతన కార్యవర్గం సమావేశమై 1944 లో చేయవలసిన పనులగురించి చర్చించి కొన్ని తీర్మానముల చేసిరి.

తూర్పుగోదావరిజిల్లా రైతుసంఘం జనరల్ బాడీ మీటింగు 10వ తేదిన రామచంద్రపురంలో శ్రీ నామన బాపన్నగారి అధ్యక్షతను సమావేశమై ఇనుగంటి నారాయణరావు, చింతల సత్యనారాయణదాస్ గార్లను కొత్తసంవత్సరానికి అధ్యక్షు, కార్యదర్శులుగా ఎన్నుకొన్నారు. జిల్లాలో పంటలకు పట్టిన తెగుళ్లూ, తదితరవిషయముల పరిశీలించి, తీర్మానములు చేసినారు.

పశ్చిమగోదావరిజిల్లా రైతుసంఘ సాధారణసభ్యుల సమావేశం 10 వ తేదీని గణపవరంపత్రంలో జరిగింది. నూతన సంవత్సరమునకు వుద్దరాజు సూరపరాజు అధ్యక్షులుగానూ, అన్నె వెంకటేశ్వరరావుగారు ప్రధానకార్యదర్శిగను ఎన్నుకోబడిరి.

అష్టమ అఖిలభారత రైతుసభ

8 వ అఖిలభారత రైతుమహాసభ సందర్భంలో జరుగు వివిధ ప్రదర్శనాల నిమిత్తం యునైటెడు స్టేట్సు యుద్ధవార్తా కార్యాలయంవారిని, టాస్ ఏజెన్సీవారిని, జర్నోస్లోవకియా వార్తా ప్రచారక సంఘంవారిని ప్రదర్శనాలకు పనికి వచ్చేఫోటోలు, పోస్టర్లు అనేకం పంపినారు.

8 వ అఖిలభారత రైతుమహాసభను జయప్రదం చేయడానికి నియమించబడిన వివిధ సబ్ కమిటీలు తమ తమ విధులను అతి చురుకుగాను, వుత్సాహంగాను నిర్వహిస్తున్నాయి. రైతుసంఘదళాలు వివిధ జిల్లాలలోని గ్రామాలలో మహాసభను గూర్చి ప్రచారం చేస్తున్నాయి. కృష్ణా, గుంటూరు జిల్లాలలో నుండి వేల కొలది రూపాయలు మహాసభకుగాను విరాళాలు వసూలు చేస్తున్నారు.

రైతుల రాయబారం

కర్నూలుజిల్లా రైతుసంఘంవారు 10 తే జిల్లాకలెక్టరు శేషాద్రిగారిని కలుసుకొని రైతులు పడుచున్న యిబ్బందులను తెలియపరచుచూ ఒక విజ్ఞప్తిని సమర్పించిరి.

విక్రయసహకారసంఘం

రైతులకు హెచ్చరిక

నిడాబ్రోలు, ఫిబ్రవరి 10:

ప్రతిరైతు కోపరేటివు సేల్ సొసైటీలపై తన ధాన్యాన్ని ఫీమా చేయించుకొనుటవలన తన పరుకుకు ప్రభుత్వము కమాండరు చేయరు, చేసినప్పటికి రైతుకు ముందుగా నోటీసు యివ్వవలయును. వ్యవసాయం వగైరా ఖర్చులకు సరిపోవు ధాన్యాన్ని కమాండరు గ్రెయిన్ పర్చేసింగు ఆఫీసర్లు చేయరు.

పై విధముగా ప్రభుత్వం యిటీవల ఆర్డరు యిచ్చినది. క్రించటి సంవత్సరములో గుంటూరు జిల్లా కోపరేటివు మార్కెటింగు సెంట్రేవన్‌వారు, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము తరఫున ప్రభుత్వమువారికి సమర్పించిన మెమోరాండము ఫలితంగా యీ కొత్త ఆర్డరు ప్రభుత్వమువారు యిచ్చుటవల్ల రైతులకు కొంత తృప్తిగలిగినది.

యీ అవకాశమువల్ల రైతులు తమ ధాన్యాన్ని సహకార సేలు సొసైటీలలో ఫీమా చేసుకొనుటకు బాగా అవకాశము గలిగినది. రైతులు త్వరపడి వుద్యోగస్థుల గడబిడలకు భయపడి నష్టపడకుందురుగాక!

గోగినేని లక్ష్మీనారాయణ,
జిల్లామార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు

కెప్టెన్ శ్రీనివాసమూర్తి

బెజవాడ పురపాలకసంఘ సన్మానం

బెజవాడ, ఫిబ్రవరి 12:—

బెజవాడలో జరుగు యల్. ఐ. యం. కాన్ఫరెన్సు సందర్భమున వచ్చిన గవర్నమెంటు ఇండియన్ మెడికల్ కాలేజి రిటైర్డు ప్రిన్సిపాల్ వైద్యరత్న కెప్టెన్ జి. శ్రీనివాసమూర్తిగారికి బెజవాడ మునిసిపల్ సంఘంతరఫున స్వాగతపత్రమును వైస్‌చైర్మెన్ సుద్దా నారాయణశెర్మగారు సమర్పించిరి. దానికి జవాబుచెప్పుచూ బెజవాడచాలా అందమైనది. ఇంద్రుడికి ప్రీతికరమైన ఇంద్రకీలాద్రి. విజయుడు పాశుపతాస్త్రము పొందిన ఇంద్రకీలాద్రి మొదలగు పేరుపొందిన అందమైనకొండలు పీటికివన్నె తెచ్చు కృష్ణానదితో కూడి కూడలిస్థాన మగు ఈ పట్టణం ముందుముందు చాలా అభివృద్ధికి రాగలదు. ఇచ్చట ఆయుర్వేదిక్ యూనివర్సిటీ వుండవలెనని కోరుచున్నాను. మునిసిపాల్టీవారు రెండు ఆయుర్వేద ఆసుపత్రుల నడుపుటయేగాక మరియొక పెద్ద ఆసుపత్రి నడిపెదమని చెప్పినందులకు సంతసించుచున్నాను. ఆయుర్వేదగ్రంథములు చాల పురాతన కాలమందు వ్రాసినను అవి ఈ రోజుకి కావలసిన విషయములను తెల్పుచున్నవి. ఈ గ్రంథములు ఇంగ్లీషులోకి తర్జుమాచేసి పాశ్చాత్యదేశీయులు చూచినతర్వాత ఆదేశములకి మనవైద్యులు వెళ్లిన చాలా గౌరవంగా చూడబడుచున్నారు. చరక సంహిత మొదలగు మన వైద్యగ్రంథములకు చాలిన గ్రంథములు మరియొకటి లేవని అందరును నమ్ముచున్నారు. నాకు ఎడ్రసు ఇచ్చి గౌరవించినందులకు మునిసిపాల్టివారికి మీకు వందనములు అని చెప్పిరి.

మహాకవి సన్మానము

8 వ తేదీ మంగళవారమునాడు యాడికి గ్రామమునందు ప్రొద్దుటూరు వాస్తవ్యులును, మహాకవి, కవితా చతురానన, విద్వాన్, శతావధాని, ఘడియారము, శేషశాస్త్రి గారిని పౌరులు సన్మానించిరి.

మహాసభ శ్రీ సుబ్బరావేటి గోవిందశాస్త్రిల గారిచే నూతనముగా ప్రతిష్ఠింపబడు శ్రీ రామేశ్వరాలయమున జరిగినది. యాగశాలయందు నొకచోట మంటపము నిర్మింపజేసి యుండిరి. ఋత్విక్కులు, పౌరులు, ఉద్యోగులు, అనేకులు సభకు విచ్చేసియుండిరి.

అధ్యక్షులవారు—శ్రీ కవిగారిని సభికులకు ఎరుకపరచిరి. శ్రీ తిప్పాజోస్యులవారు సన్మాన పత్రము చదివి సమర్పించిరి. కవిగారు దానికి సమాధాన మొసగిరి. కవిగారిచే తమ "శ్రీ శివభారతము" లోని కొన్ని ఘట్టములు చదువబడెను.

డాక్టర్ నరసింహశాస్త్రికి సన్మానం

హిందూపురము, ఫిబ్రవరి 14:—

ఈ పురవాసి శ్రీ యం. యల్. నరసింహశాస్త్రిలు యం. ఏ. గారు చరిత్రాత్మక సంబంధమైన నొక గ్రంథాన్ని రచించి నాగపురి విశ్వవిద్యాలయమువారికి సమర్పించిన సందర్భమున పై విశ్వవిద్యాలయమువారు శ్రీ నరసింహశాస్త్రిలుగారికి పి. హెచ్. డి. బిరుదును బహూకరించి గౌరవించియున్నారు.

ఈ సందర్భమున ఈ పురపౌరులు శ్రీ వారిని సన్మానించను నిన్నటిరోజు సాయంత్రము లౌను బ్యాంకు భవనమున నొక గొప్ప సభ జరిపిరి. సభకు శ్రీ రాయలసీమ కళాపరిషత్తు అధ్యక్షులగు శ్రీ రావు సాహెబు ఆర్. రాజారావుగారు అధ్యక్షత వహించియుండిరి. శ్రీ సత్యశోధనమందిరము వారిచే శ్రీ నరసింహశాస్త్రిలకు సన్మాన పత్రము జరగబడెను.

కీ॥ శే॥ గండికోట సత్యనారాయణగారు

శ్రీ గండికోట సత్యనారాయణమూర్తి గారు (ఎం. ఎ.) ప్లీడరు, ఆంధ్రమహాసభ కార్యవర్గసభ్యులు బుధవారంనాడు పర్లాకిమిడిలో చనిపోయినట్లు తెలుపుటకు విచారమగుచున్నది. వీరి వయస్సు 60 సం॥ కొంతకాలం తిరుచునాపల్లి కాలేజీలో లెక్చరరుగా నుండి, తరువాత న్యాయవాదవృత్తి నవలంబించి శ్రీకాకుళంలోను, తరువాత పర్లాకిమిడిలోను ప్రాక్టీసు చేయుచుండిరి. గంజాం విశాఖపట్నం భాగాలు ఒరిస్సాలో కలుపరాదను ఆందోళనయందు దీక్షతో పనిచేసి ఆంధ్రరాష్ట్రం కొరకు మిగుల కృషిచేసి అధికారివర్గముల వద్దకు అనేకసార్లు రాయబారము వెళలి యుండిరి.

కీర్తిశేషులయిన సూరవరపు గంగరాజుగారు

శ్రీ సూరవరపు గంగరాజుగారు 8 వ తేదీ రాత్రి, రక్తపోటువల్ల కొద్దికాలము నుండి సుస్తిగానుండి కాలధర్మమునొందిరి. చాలకాలమునుండి తణుకు పంచాయతీబోర్డునందు మెంబరుగానుండి కొంతకాలము అధ్యక్షునిపదవికూడ మిక్కిలి ప్రజారంజకముగా నడిపించినారు.

రాజమహేంద్రవరం వర్తక ప్రముఖులు శ్రీ జాంపాడి సేషగిరిరావుగారు 52 వ ఏట పక్షవాతమువలన చనిపోయిరి.

రిటైర్డు తహశీల్దారు శ్రీ యం. కాశీరావుగారు తమ 78 వ ఏట కడపలో కాలధర్మమందిరి.

జడ్జీల ఉద్యోగాలు

మదరాసు హైకోర్టులోనున్న యిరువురు అడిషనలు జడ్జీల కాలపరిమితిని 1944 జులయి 16 వ తేదీ తరువాత పెంచు టనవసరమని ప్రభుత్వంవారికి విన్నవించుటకు అడ్వకేట్సు సంఘంవారు తీర్మానించిరి.

DIAMOND READY DYERS
Dye your clothes at home at cheap cost in fast and shining colours of Blue Pink Salmon Green Red Yellow Lavender Chocolate Violet and black. Any 16 cakes by V. P of Rs. four only.
DIAMOND SOAP Co., Bombay4.





Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras.